**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం.. మా జన సముద్రం.. ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం.. అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136


RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 | సంచిక : 51 | శనివారం, సెప్టెంబరు 21, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2


## కాళేశ్వరం కొట్టుకుపోతే.. 21 టీఎంసీల నీరెలా వచ్చింది?

**సముద్రంలా మల్లన్నసాగర్**

**ఇప్పటికైనా కాంగ్రెసోళ్లు అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి: హరీశ్**



తొగుట/దుబ్బాక, సెప్టెంబరు 20: 'కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుపోయిందని గోబెల్స్ ప్రచారం చేశా రు. అలా అయితే.. మల్లన్నసాగర్‌లో ఈ రోజు 21 టీఎంసీల నీరు ఎక్కడి నుంచి వచ్చింది? కాళేశ్వరం పేర లక్ష కోట్లు వృథా అయ్యాయన్న కాంగ్రెస్ నేతల మాటలు అబద్ధమని సముద్రాన్ని తలపిస్తున్న మల్లన్నసాగర్ చాటుతోంది' అని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శుక్ర వారం సిద్దిపేట జిల్లా తొగుట మండలం తుక్కాపూర్ శివారులో నిర్మించిన మల్లన్నసాగర్ రిజర్వాయర్‌ను ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు వెంకట్రామారెడ్డి, యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాసతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు పూలు చల్లి పూజలు చేశారు. అనంతరం మీడియాతో ఆయన

(మిగతా 2వ పేజీలో)





## సింగరేణి కార్మికులకు రూ.796 కోట్ల బోనస్

- సగటున ప్రతి కార్మికుడికి రూ.1.90 లక్షల దసరా కానుక
- సంస్థ చరిత్రలో తొలిసారి 25 వేల మంది కాంట్రాక్టు సిబ్బందికి రూ.5 వేల చొప్పున బోనస్
- బోనస్‌తోపాటు సంస్థ కార్యకలాపాల విస్తరణ.. రూ.4,701 కోట్ల లాభం
- రూ.2,289 కోట్లు పెట్టుబడి పెడుతున్నాం.. నైనీ బ్లాక్ దగ్గర పవర్ ప్రాజెక్టు,
- జైపూర్‌లో 800 మెగావాట్ల ప్లాంటు.. మరో 800 మెగావాట్ల ప్లాంట్ జెన్‌కోతో కలిసి ఏర్పాటు
- రామగుండం ఏరియాలో 500 మెగావాట్ల పంప్‌స్టోరేజీ కూడా : డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి
- సింగరేణి కార్మికుల కుటుంబాల్లో ఆనందం చూసేందుకే బోనస్: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: సింగరేణి కార్మికులకు ప్రభు త్వం దసరా బోనస్ ప్రకటించింది. సంస్థ లాభాల్లో మూడోవంతు సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు దసరా కానుకగా ఇవ్వనున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు రూ.796 కోట్ల బోనస్ ప్రకటిస్తున్నామని, దీని ప్రకారం సింగరేణి పర్మనెంట్ ఉద్యోగులందరికీ సగటున రూ.1.90 లక్షల బోనస్ వస్తుందని, వీరితో పాటు కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికులకు కూడా తొలిసారి బోనస్ కింద రూ.5 వేలు ఇస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ముందు సచివాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రు లు, సింగరేణి అధికారులు, ఆ ప్రాంత ఎమ్మెల్యేలు, కార్మిక సంఘాల నేతలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు బోనస్ వివరాలను ప్రకటించారు. సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు వాటా పంచడం ద్వారా వారి కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనే సింగరేణి యాజమాన్యం, మంత్రివర్గంతో కలిసి బోనస్ ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. 'తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియలో అగ్రభాగాన నిలబడ్డ సింగరేణి గని కార్మికులు ఉద్యమాన్ని పతాక స్థాయికి కెళ్లారు. వారి పోరాట పటిమ రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించింది. అలాంటి సంస్థ వ్యాపార లాభాల్లో కార్మికులకు వాటా ఇవ్వాలని నిర్ణయించాం. సింగరేణి యాజమాన్యంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి ప్రతిపాదన మేరకు బోనస్ ప్రకటిస్తున్నాం'అని రేవంత్ వెల్లడించారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ తెలంగాణకు తలమానికమైన సింగరేణిలో సంస్థ కార్మికుల శ్రమశక్తి కారణంగా ఉత్పత్తి పెరుగుతోందని చెప్పారు. సింగరేణి కార్మికులు సాధించిన

(మిగతా 2వ పేజీలో)



**సెమీ కండక్టర్ల రంగంలో**

## ఉపాధి అవకాశాలు

**నైపుణ్యతతో అందిపుచ్చుకోవాలి: శ్రీధర్‌బాబు**



## అర్బన్ నక్సల్స్, తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తున్నాయి

**ఆ పార్టీలోకి విద్వేష భూతం ప్రవేశించింది: మోదీ**



# యజ్ఞం చేస్తున్నాం!

**రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సహకరించండి.. చంద్రబాబు పిలుపు**

- వంద రోజుల్లో ఏమీ చేయలేదనే వారు..
- తొలి 6 నెలల్లో ఒక్కటైనా మంచిపని చేశారా?
- ఐదేళ్లలో భ్రష్టుపట్టించారు.. లూటీ చేశారు
- ప్రతికూల ఆర్థిక పరిస్థితులను అధిగమించాం
- కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చాం
- నా అనుభవంతో హామీల అమలుకు చర్యలు
- పథకాల అమలుకు శ్రీకారం..
- వచ్చే నెలలో అర్హులందరికీ పెన్షన్లు
- నంబర్ వన్ రాష్ట్రంగా నిలపడమే లక్ష్యం
- జనాభా నిర్వహణపై అందరూ దృష్టిపెట్టాలి
- 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో సీఎం

**ఈ వంద రోజుల్లో ప్రధానంగా పింఛన్లు పెంచడంతోపాటు ఒకటో తేదీనే అందజేయడం, జగన్ మూసివేసిన అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, ఉచిత ఇసుక సరఫరా, మద్యం ధరల తగ్గింపు, మెగా డీఎస్సీ ప్రకటన వంటి అనేక ప్రజోపకరమైన పనులు చేపట్టాం.**

**- సీఎం చంద్రబాబు**

ఒంగోలు, సెప్టెంబరు 20 : ' ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టింది. ఇష్టారీతిన లూటీ చేశారు. ఏ శాఖపై సమీక్ష చేసినా అవినీతి, అక్రమాలు కోకొల్లలుగా బయటపడుతున్నాయి. అప్పులకుప్పగా చేసి దివాలా తీయించారు. అలాంటి పరిస్థితి నుంచి తిరిగి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు యజ్ఞం చేస్తున్నాం. దానికి ప్రజలందరూ సహకరించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని శు క్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడులో

(మిగతా 2వ పేజీలో)

## బాధ్యులపై చర్యలు తప్పవ్

- లడ్డూ ప్రసాదంలో కొవ్వు కలవడం ఏమిటి?
- గత టీటీడీ బోర్డు సమాధానం చెప్పాలి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ డిమాండ్
- దేశంలో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అవసరమని వ్యాఖ్య
- వచ్చే కేబినెట్‌లో ఈ అంశంపై చర్చిస్తానని వెల్లడి



అమరావతి, సెప్టెంబరు 20 : తి రుమల లడ్డూ ప్రసాదంలో కొవ్వు, కల్తీ నెయ్యి కలిసిన ఘటనలో బాధ్యులపై చర్యలు తప్పవని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. లడ్డూ కల్తీ అయిందని తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్లు ఆయన తెలిపారు. తిరుపతి లడ్డూపై పవన్ ఎక్స్‌లో పోస్టు చేయడంతో పాటు శు క్రవారం మీడియాతో

(మిగతా 2వ పేజీలో)



**చంద్రబాబూ.. నీ రాజకీయ స్వార్థం కోసం**

## తిరుమలను అపవిత్రం చేస్తావా?

- నీ 100 రోజుల పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి ఇంతలా దిగజారతావా?: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- రాజకీయాల కోసం దేవుడినీ వాడుకోవాలనే దుర్మార్గ మనస్తత్వం ప్రపంచంలో నీ ఒక్కడికే ఉంది
- ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని తిరుమల ఆలయానికి అపవిత్రత ఆపాదిస్తావా?
- లడ్డూ తయారీ ప్రక్రియను దారుణంగా అభాసుపాలు చేస్తావా?
- నెయ్యిపై రెండు నెలల క్రితం వచ్చిన నివేదికను ఇప్పుడు టీడీపీ కార్యాలయంలో విడుదల చేస్తావా?
- రాజకీయ స్వార్థం కోసం టీటీడీ ప్రతిష్టను దెబ్బతీసే కుట్రకు పాల్పడ్డ చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని ప్రధానికి, సీజేఐకి లేఖ రాస్తాం

# యజ్ఞం చేస్తున్నాం!

ఆయన ప్రారంభించారు. తొలుత గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ ఆర్థిక, సామాజిక స్థితిగతులు, సమస్యలతోపాటు ప్రభుత్వ పథకాల లబ్ధి గురించి చంద్రబాబు తెలుసుకున్నారు. అనంతరం కూడలిలోని ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వంద రోజుల పాలనలో తన అనుభవాన్ని ఉపయోగించి ఇచ్చిన హామీల అమలుకు, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఈ వంద రోజుల్లో ప్రతికూల ఆర్థిక పరిస్థితులను అధిగమిస్తూ కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామన్నారు. అందుబాటులో ఉన్న వనరులతో సంపద సృష్టిస్తూ పలు పథకాల అమలుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. దీపావళికి ఉచిత గ్యాస్ సరఫరా అమలు చేస్తామన్నారు. ఇన్ని కార్యక్రమాలను వంద రోజుల్లో చేస్తే ఏమి చేయలేదంటూ కొందరు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, వారి పాలనలో తొలి ఆరు నెలల్లో ఒక్క మంచిపనైనా చేశారా అని నిలదీశారు. ఇంకా ఏం చెప్పారంటే..

### ఏ-1, ఏ-2 నుంచి పాలన తెలుసుకోవాలా?

నాకు పరిపాలన తెలియదని ఏ-2 (విజయసాయిరెడ్డి) అంటున్నాడు. ఇన్నేళ్ల రాజకీయ జీవితం, నాలుగోసారి సీఎం అయిన నేను ఏ-1, ఏ-2 నుంచి పాలన తెలుసుకోవాలా..? ప్రతి ఇంటికి లాభం జరగాలని, దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. అందుకు కేంద్రం నుంచి కూడా సహకారం అందుతోంది. ఈ వంద రోజుల్లో కేంద్రం నుంచి రూ.15 వేల కోట్లు రాజధాని అమరావతికి, రూ.12,500 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు, రూ.5 వేల కోట్లు మూడు పారిశ్రామిక కేంద్రాలకు, విశాఖ రైల్వే జోన్ సాధించాం.గత వైసీపీ ప్రభుత్వం నిర్వాకంతో నిలిచిపోయిన కేంద్ర గ్రాంట్లను సాధించి పంచాయతీలకు ఇస్తున్నాం. పెన్షన్లు పెంచి ఇవ్వడమే కాక ప్రతి నెలా ఒకటిన 'పేదల సేవలో' పేరుతో ప్రజాప్రతినిధులు, అధికారులు వారి ఇళ్లకు వెళ్లి మేమున్నామన్న భరోసా ఇస్తున్నారు. పేదల పట్ల మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇచ్చేందుకు వచ్చే నెలలో రాష్ట్రమంతటా గ్రామసభలు నిర్వహిస్తాం. అదే సమయంలో అనర్హులకు తీసేస్తాం. వారికి సహకరించే వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఉచిత ఇసుక సరఫరాకు కట్టుబడి ఉన్నాం. ఇసుక అందుబాటులో ఉన్న ప్రాంతాల వారు సొంత అవసరాల కోసం బండ్లు, ట్రాక్టర్లపై నిరంతరంగా తీసుకెళ్లవచ్చు. దగ్గరలో లేని వారు పేర్లు నమోదు చేసుకుని ప్రభుత్వం సూచించిన రవాణా, ఇతర చార్జీలు చెల్లించి తీసుకెళ్లవచ్చు.

### ఆ హక్కు ఎవరిచ్చారు?

ప్రజలకు వారసత్వంగా వచ్చిన భూములు, పాసుపుస్తకాలపైనా జగన్ తన ఫొటో వేసుకున్నారు. ఆ హక్కు ఎవరిచ్చారు? మీరంటూ (ప్రజలు) కూటమిని గెలిపించకపోతే మీ ఆస్తులు మీ వద్ద ఉండేవే కావు. అందుకే అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేశాం. రాజముద్రతో ఉన్న పుస్తకాలు అందజేస్తాం. నిరుద్యోగుల ఉపాధి, ఉద్యోగాల కల్పన కోసం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. తొలిగా మెగా డీఎస్సీ ప్రకటించాం. గతంలో జనాభా నియంత్రణకు విస్తృత ప్రచారం చేసిన నేను ప్రస్తుతం జనాభా పెంపునకు పిలుపిస్తున్నాను. సంతానోత్పత్తి రేటు 2.1 శాతం ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 1.6 శాతానికి పడిపోయింది. దీనివల్ల సమతుల్యత దెబ్బతింటుంది. చాలామంది డబుల్ ఇన్‌కం, నోకిడ్స్, ఎంజాయ్ ధోరణిలో పోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. జనాభా నిర్వహణపై అందరూ దృష్టిసారించాలి. ప్రజల్లో దానిపై అవగాహన కల్పించాలి.

### నేడు పార్టీ కార్యాలయానికి బాబు

అమరావతి, సెప్టెంబరు 20 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఇక్కడి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు ఆయన వస్తారని టీడీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. సందర్శకులను కలవడంతోపాటు అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో ఆయన సమావేశం అవుతారని పేర్కొన్నాయి. విజయవాడ



వరదల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ సహాయక చర్యల స్వీయ పర్యవేక్షణలో ఉన్న సీఎం చంద్రబాబు.. రెండు వారాలుగా పార్టీ కార్యాలయానికి రాలేకపోయారు.

### భవిష్యత్‌కు బాబు భరోసా

### మద్దిరాలపాడులో 3 పేద కుటుంబాలతో భేటీ

### ముస్లిం మహిళకు అప్పటికప్పుడు 65,150కి చెక్కు

నాగులుప్పలపాడు సెప్టెంబరు 20: 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు శుక్రవారం ప్రకాశం జిల్లా మద్దిరాలపాడుకు వచ్చిన సీఎం చంద్రబాబు.. మూడు పేద కుటుంబాలను కలిశారు. వారితో మాట్లాడి కుటుంబ స్థితిగతులను తెలుసుకున్నారు. తొలుత ముస్లిం కాలనీకి చెందిన పఠాన్ ఖాజావలీ, బీబీసారా ఇంటికి వెళ్లారు. బీబీసారా మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణానికి రెండు బిల్లులు మంజూరయ్యాయని, మిగిలిన మొత్తం ఆగిపోయాయని తెలిపారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా కుమారుడు, కుమార్తె చదువు మధ్యలో మానేసి పనికి వెళ్తున్నారని సీఎం దృష్టికి చెప్పగా.. ఇంటినిర్మాణ బిల్లుల మొత్తం రూ.65,150కి అప్పటికప్పుడు చెక్కు అందజేశారు. ఇద్దరు పిల్లల చదువులకు హామీ ఇచ్చారు. జీవనోపాధికి కుట్టుమిషన్ అందించాలని కలెక్టర్‌కు సూచించారు. దివ్యాంగుడికి బ్యాటరీ వీల్ చైర్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తర్వాత కల్లుగీత కార్మికుడు ఆలుదాసు శ్రీను, రేణుక ఇంటికి సీఎం వెళ్లారు. తమకు నివాసగృహం మంజూరుచేయాలని, ఇద్దరు పిల్లల చదువులకు ప్రభుత్వ సాయం అందేలా చూడాలని వారు కోరారు. నూతన మద్యం పాలసీ విధానంలో భాగంగా కల్లుగీత కార్మికుల కోటాలో మద్యం దుకాణం మంజూరు చేయాలని కోరగా తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చి వివరాలు నమోదు చేసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

### క్రమం తప్పకుండా పెన్షన్ వస్తోంది

అనంతరం చిన్నకారు రైతు తాళ్లూరి శ్రీనివాసరావు ఇంటికి సీఎం వెళ్లారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛను అందుతోందా అని శ్రీనివాసరావు తల్లిని అడిగారు. అమ్మకు ప్రతినెలా అందుతోందని అతడు చెప్పారు. బీబీసారా కుటుంబంతో మాట్లాడేందుకు వెళుతున్న సీఎంను ముస్లిం కాలనీకి చెందిన షేక్ జిలానీ అనే మహిళ మధ్యలో ఆపి.. తమ రేకుల ఇల్లు దెబ్బతిని, వర్షాలకు నీరు చేరుతోందని, పక్కా ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంది. మురుగు కాలువల్లో పాములు తిరుగుతూ తమ నివాసాల్లోకి వస్తున్నాయని, భయంతో గడపాల్సి వస్తోందని చెప్పింది. అన్ని సమస్యలూ పరిష్కరిస్తానని.. తనలాగా గత సీఎం ఎప్పుడైనా ప్రజల మధ్యకు వచ్చాడా అని ప్రశ్నిస్తూనే సదరు మహిళ వివరాలను నమోదు చేసుకుని ఇల్లు మంజూరుచేయాలని కలెక్టర్‌కు సూచించారు. 'ఇది మంచి ప్రభుత్వం'లో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, మంత్రులు డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, గొట్టిపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు రూ.796 కోట్ల బోనస్

లాభాలను కార్మికులకు పంచడం సంతోషంగా ఉందన్నారు. పన్నులన్నీ మినహాయించుకున్న తర్వాత ఈ ఏడాది సింగరేణికి రూ.4,701 కోట్ల లాభం వచ్చిందని, అందులో పెట్టుబడి కింద రూ.2,289 కోట్లు పోను మిగిలిన రూ.2,412 కోట్లలో 33 శాతం అంటే రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు బోనస్ కింద ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ ప్రకటన ద్వారా సగటున ప్రతి ఉద్యోగికి రూ.1.90లక్షల బోనస్ లభిస్తుందని, గత ఏడాదితో పోలిస్తే ఇది రూ.20 వేలు అధికమని చెప్పారు. సింగరేణిలో పనిచేస్తున్న 41,837 మంది శాశ్వత ఉద్యోగులతోపాటు కాంట్రాక్టు ప్రాతిపదికన 25 వేల మంది పనిచేస్తున్నారని, చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్టు సిబ్బందికి కూడా బోనస్ ఇస్తున్నామని చెప్పారు.

### విస్తరణ కార్యాచరణ కూడా...

సింగరేణి కార్మికులకు బోనస్‌తోపాటు సంస్థ విస్తరణ కార్యాచరణ కూడా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. సంస్థ ఆధ్వర్యంలోని 100 మెగావాట్ల సోలార్ పవర్‌ప్లాంట్ విస్తరణ చేపడతామని, 500 మెగావాట్ల పంప్ స్టోరేజీ (రామగుండం ఏరియా) ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని, జైపూర్‌లో 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ జెన్‌కోతో కలిసి మరో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటు ప్రారంభిస్తామని, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన అంగూల్ జిల్లాలో 2,400 మెగావాట్ల సామర్థ్యం గల సూపర్ క్రిటికల్ థర్మల్ కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. వీకే, గోలేటీ, నైనీ ఓపెన్‌కాస్ట్‌ల విస్తరణ చేపడతామని తెలిపారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆస్పత్రుల ఆధునీకరణతోపాటు హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు.

# సెమీ కండక్టర్ల రంగంలో ఉపాధి అవకాశాలు

### ::: నైపుణ్యతతో అందిపుచ్చుకోవాలి: శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబరు 20 : సెమీ కండక్టర్ల రంగం భారీగా విస్తరించనున్న నేపథ్యంలో ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు సాధించి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు. హైటెక్ సిటీలోని సెమీ కండక్టర్ల సంస్థ వాలుకా విస్తరణ యూనిట్‌ను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. సంస్థ పదేళ్లుగా సెమీ కండక్టర్ రంగంలో సాధించిన విజయాలను మంత్రి ప్రశంసించారు. ప్రస్తుతం 50మంది సిబ్బంది ఉన్న వాలుకా వచ్చే ఏడాది కాలంలో 300 మందిని, రెండేళ్లలో మొత్తం 500 మందిని నియమించుకుంటుందన్నారు. కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, 5జీ వంటి అధునాతన పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి తమ నూతన విస్తరణ దోహదపడుతుందని వాలుకా అధినేత సునీల్ కుమార్ జాస్తి తెలిపారు.

# అర్బన్ నక్సల్స్, తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తున్నాయి

### :: ఆ పార్టీలోకి విద్వేష భూతం ప్రవేశించింది: మోదీ

వార్ధా: విపక్ష కాంగ్రెస్‌లోకి విద్వేష భూతం ప్రవేశించిందని, అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ (సమాజాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులు) ఆ పార్టీని నడిపిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. "కాంగ్రెస్ అత్యంత అవినీతి పార్టీ. కాంగ్రెస్ రాజ కుటుంబం అత్యంత అవినీతి కుటుంబం" అని ధ్వజమెత్తారు. 'ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన'కు ఏడాది పూర్తయిన మహారాష్ట్రలోని వార్ధాలో శుక్రవారం బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ గడ్డపై దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని రాహుల్‌గాంధీని ఉద్దేశించి ఆరోపించారు. "గణపతి పూజను సైతం కాంగ్రెస్ ద్వేషిస్తోంది. నేను గణపతి పూజలో పాల్గొంటే కాంగ్రెస్ నాయకులు బుజ్జగింపు రాజకీయాల కోసం నాపై ఆరోపణలకు దిగారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో వినాయక విగ్రహాన్ని పోలీసు జీపెక్కించారు. అయినా మహారాష్ట్రలోని కాంగ్రెస్ మిత్రపక్షాలు నోరు విప్పలేదు. తెలంగాణలో ఇచ్చిన ఎన్నికల హామీలను అధికారంలోకి రాగానే పక్కన పెట్టింది. కాంగ్రెస్ అంటే అబద్ధం, మోసం" అని దుయ్యబట్టారు.

### అంతర్జాతీయ స్థాయికి మన వస్త్ర పరిశ్రమ

విశ్వకర్మ యోజనతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు అధికంగా లబ్ధి పొందుతున్నారని మోదీ తెలిపారు. "మన వస్త్ర పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. ఏడాది కాలంలో 20 లక్షల మందికిపైగా విశ్వకర్మ యోజనలో చేరారు. 8 లక్షల మంది నైపుణ్య శిక్షణ పొందారు" అని వెల్లడించారు.



# కాళేశ్వరం కొట్టుకుపోతే.. 21 టీఎంసీల నీరెలా వచ్చింది?

మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని ఎల్లంపల్లి, లక్ష్మీ బ్యారేజీ, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వరకు గోదావరి జలాలు ప్రవహిస్తున్నాయని చెప్పా రు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు మల్లన్నసాగర్‌లో పసుపు కుంకుమ వేసి, కొబ్బరికాయలు కొట్టాలని, అప్పుడే వాళ్ల పాపాలు తొలగిపోతాయన్నారు. కేసీఆర్ కల ఫలించిందని, కాలువలు 90్ శాతం పూర్తయ్యాయని, మిగతా 10్ శాతం కాల్వలను కాంగ్రెస్ నేత లు పూర్తిచేసి పొలాలకు నీరందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటు సిద్దిపేట జిల్లా దుబ్బాకలో బీఆర్ఎస్ నాయకురాలు కత్తికార్తీక ఫౌండేషన్ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్‌మండపంలో హరీ శ్ పూజలు చేశారు. ఈ సందర్భంగా గర్భిణులకు 'మాఇంటి మహాలక్ష్మి' పేరిట కార్తీక ఫౌండేషన్ అం దించనున్న న్యూట్రిషన్ కిట్లను ప్రారంభించారు. మల్లన్నసాగర్ రిజర్వాయర్ సందర్శనకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం వస్తున్నట్లు సమాచారం అందుకున్న తొగుట మండలం తుక్కాపూర్ గ్రామస్థులు శుక్రవారం ఉదయాన్నే కట్టపైకి చేరుకుని అక్కడ బైఠాయించారు. హరీశ్‌రావు గోబ్యాక్ అంటూ ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. సుమారు 3 గంటల పాటు గ్రామస్థులు నిరసనలు తెలపడంతో వారికి కాంగ్రెస్ నేతలు సంఘీభావం ప్రకటించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ గ్రామాన్ని నట్టేట ముంచిన హరీశ్‌రావు రిజర్వాయర్ నిర్మాణం సందర్శనకు ఎలా వస్తారని ప్రశ్నించారు. హరీశ్ పర్యటనను అడ్డుకుంటామని వారు తేల్చిచెప్పడంతో గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి నేతృత్వంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా చర్యలు చేపట్టారు.

# బాధ్యులపై చర్యలు తప్పవ్



మాట్లాడారు. స్వామి వారి లడ్డూను భక్తులంతా మహాప్రసాదంగా భావిస్తారని, అలాంటి బాలాజీ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసినట్లు పరీక్షల్లో తేలడం దారుణమన్నారు. దీనిపై నాటి వైసీపీ ప్రభుత్వం కొనసాగిన టీటీడీ బోర్డు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందుకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్వచ్ఛమైన నెయ్యి ధర ఎక్కువ ఉంటుందన్న పవన్, తక్కువ ధరకు వస్తుందని ఎలా కొంటారని గత ప్రభుత్వాన్ని నిలదీశారు. లడ్డూ ప్రసాదంపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయని, ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని చాలా మంది ఫిర్యాదు చేశారని తెలిపారు. ప్రతిరోజూ 15000 కేజీల నెయ్యి ప్రసాదం తయారీకి ఉపయోగిస్తారని చెప్పారు. టీటీడీలో నిధుల దుర్వినియోగం, శ్రీవాణి నిధులు దుర్వినియోగంపై దృష్టిపెట్టామన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని సహించరని తెలిపారు. దేశంలో దేవాలయాలకు పరిరక్షణకు, ఆలయాల సమస్యలను పర్యవేక్షించేందుకు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం పవన్ సూచించారు. సనాతన ధర్మాన్ని కాపాడుకునేందుకు అందరం కలిసి రావాలని పిలుపునిచ్చారు. తాను వ్యక్తిగతంగా సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుపై దృష్టిపెడతానన్నారు. రాష్ట్రంలో జరగబోయే తర్వాత కేబినెట్‌లో ఈ అంశంపై చర్చిస్తానన్నారు. సనాతన ధర్మ పరిక్షణ బోర్డు ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తామన్నారు. దేశం వ్యాప్తంగా దేవాలయాల అపవిత్రత, ఇతర ధార్మిక పద్ధతులకు సంబంధించిన అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ కట్టడి చేయాలంటే సనాతన ధర్మ పరిక్షణ బోర్డు రావాలని పవన్ ఆకాంక్షించారు.



# చంద్రబాబూ.. నీ రాజకీయ స్వార్థం కోసం తిరుమలను అపవిత్రం చేస్తావా?

**చంద్రబాబుకు దేవుడి మీద భక్తి ఎప్పుడూ లేదు.. ఉండదు. నేను రాసి చెబుతున్నా. దేవుడిని రాజకీయాల కోసం ఉపయోగించుకునే అత్యంత హేయమైన, హీన మనసు కలిగిన వ్యక్తి చంద్రబాబు. టీటీడీకి ఏదైనా చెడు జరిగిందంటే అది చంద్రబాబు హయాంలోనే జరుగు తుంది. మిగతా ఎవరి హయాంలోనూ జరగదు. ఎందుకంటే చంద్రబాబుకు దేవుడంటే భక్తీ లేదు.. భయమూ లేదు.**

**'రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం. చంద్రబాబు, ఓ ఈనాడు, ఓ ఆంధ్రజ్యోతి, ఓ టీవీ 5.. వీరంతా ఉన్మాదస్తులు.. ఉన్మాదంతో బాధపడుతున్నారు. రాజకీయంగా కొట్లాడాలనుకుంటే చెయ్.. బంగారంగా చెయ్.. మేమంతా ఆహ్వానిస్తాం. ప్రజలకు ఫలానా మంచి చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చావ్. ఆ మంచి చేసి ప్రజల మన్ననలు పొందు. కానీ ఇవేం రాజకీయాలు..? ఒక అబద్ధాన్ని సృష్టించడం, దాన్ని అమ్మడం, ఆ అబద్ధం ద్వారా మనుషుల మీద బురద జల్లడం ఎంత వరకూ ధర్మం?**

**- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వార్థ రాజకీయాల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ప్రతిష్టను దెబ్బ తీయడానికి తెగబడ్డారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో ఏ తప్పూ జరగకున్నా.. జరిగినట్లుగా అసత్య ప్రచారం చేస్తూ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ ఖ్యాతిని బజారుకీడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవాలనే దుర్మార్గమైన మనస్తత్వం ప్రపంచంలో ఒక్క చంద్రబాబుకే ఉంటుందని దుయ్యబట్టారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు నుంచి తయారు చేసిన నెయ్యిని వాడారంటూ దారుణమైన ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇంత దారుణంగా మాట్లాడటం ధర్మమేనా? శ్రీవారికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని నిలదీశారు. వంద రోజుల పాలన వైఫల్యాలపై.. సూపర్ సిక్స్‌తోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేస్తున్న మోసాలపై ప్రజలు అడుగడుగునా నిలదీస్తారనే భయంతో దృష్టి మళ్లించేందుకు చంద్రబాబు దుర్మార్గమైన కుట్ర చేశారని మండిపడ్డారు. ప్రజల దృష్టిని మళ్లించడం (డైవర్షన్ పాలిటిక్స్)లో భాగంగానే తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వుతో తయారు చేసిన నెయ్యి వాడారంటూ దారుణమైన ఆరోపణ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కుట్రపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రధానమంత్రి, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖలు రాస్తామని వైఎస్ జగన్ ప్రకటించారు. తిరుమల పవిత్రతను అపహాస్యం చేసే దుస్సాహసానికి పాల్పడిన వారిని శిక్షించే వరకూ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. వైఎస్

# ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో ఇది మంచి ప్రభుత్వమని ప్రజల నుంచి విశేష స్పందన

## టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, జన సముద్రం న్యూస్ సెప్టెంబర్, 20

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీవో దివ్య పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలంలోని సచివాలయం-2 నందు ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన శుభ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్య మాట్లాడుతూ.... ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గతంలో ఎవరు చేయని విధంగా కేవలం 100 రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తోందన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్రెడ్డి మాట్లాడుతూ.... గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కేవలం వంద రోజుల కాలంలోనే ప్రజల సమస్యలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలు, ప్రగతిని రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్ లు లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే ప్రతినెల 1వ తేదీన 100% పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పెన్షన్ లు ఒకేసారి వేయి రూపాయలు పెంచి 4000 ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి నెల ఒక్కొక్కరికి 7000 చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకే రోజు 4.408 కోట్ల రూపాయలు పంపిణీ చేసి దేశంలోనే తిరుగులేని సంక్షేమ చరిత్రగా నిలిచిందన్నారు. ప్రతినెల ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం అన్నదాతలను ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలు అనేటివి ఉండవన్నారు. తొలి విడతలో 100 క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ/పూరి/ఉప్మా/పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి అందిస్తారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో చిన్నమండెం మండలంలోని ప్రజలందరూ తమ సమస్యలను అర్జీ రూపంలో అందజేశారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎన్నార్పు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేదవారికి అండగా నిలిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

రాజంపేట జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,20

రాజంపేట పట్టణం, R&B గెస్ట్ హౌస్ పక్కన ఉన్నటువంటి అన్నా క్యాంటీన్ ని 2 వ రోజు సందర్శించిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ గౌరవ శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యంఈ కార్యక్రమం లో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన -బిజెపి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటుతున్న డిపిఓ ధనలక్ష్మి



రాయచోటి టౌన్ జనసముద్ర న్యూస్ సెప్టెంబర్,20

రూరల్ పరిధిలోని"స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం లో భాగంగా రాయచోటి మండలం చెన్నముక్కపల్లి గ్రామ పంచాయతీ సచివాలయం ఆవరణలో మొక్కలు నాటే ప్రోగ్రాం లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి యం. ధనలక్ష్మి , శుక్రవారం సచివాలయావరంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి ఆర్. మమత గారు, యం.పి.డి.ఓ. శ్రీ ఎ. మల్ రెడ్డి గారు, ఈఓ పి.ఆర్.ఆర్.డి. సురేష్ బాబు గారు, ఏ.పి.ఓ. రమేష్ గారు, గ్రామ పెద్దలు శ్రీనివాసుల రెడ్డి గారు, పంచాయతీ కార్యదర్శి అర్. రామచంద్ర గారు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా మాచర్ల పట్టణ 22వ వార్డులో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం.

## ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు.



జనసముద్రం న్యూస్ మాచర్ల. సెప్టెంబర్ 20.శుక్రవారం మాచర్ల లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో జరిగిన నష్టం కంటే దుర్మార్గుడు, అవినీతిపరుడు, అయిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్ల జరిగిన నష్టం వల్లనే, ఆంధ్ర రాష్ట్ర అధోగతి పాలే అప్పులపాలు అయింది అని అన్నారు గత ఐదు సంవత్సరాలు పరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు కి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారు అని తెలిపారు. అలాగే ఎన్నికల హామీలో భాగంగా, సూపర్ సిక్స్ పథకాలు మ్యానిఫెస్టోలో పెట్టారు. కూటమి పార్టీలు అందులో భాగంగా మొదటి వంద రోజుల్లోనే చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి సభాముఖంగా వెల్లడించారు ఇప్పుడు మన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే, 100 రోజులలోనే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకపోయినా, దాదాపు 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని, వితంతువులకి 4000 వేలు, వికలాంగులకు 6000 వేలు రూపాయలు, వారి గడప వద్దకే వెళ్లి అందిస్తున్నాము అని వెల్లడించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 అధికారంలోకి ఎక్కిన వెంటనే, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ లను రద్దు చేశాడు. మళ్లీ మన కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 175 అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి, పేద ప్రజలు ఆకలి తీరుస్తున్న ప్రజా నాయకుడిగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అని తెలిపారు అలాగే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు మెగా డీఎస్సీ ద్వారా 16400 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది, అని త్వరలో వారికి నియమకాలు చేపడుతుంది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ఆంధ్ర రాష్ట్ర ప్రజల రాజధాని, అమరావతి నిర్మించడానికి 15 వేల కోట్లు, మరియు పోలవరం ప్రాజెక్టు 12500 కోట్లు, నిధులు ఈ 100 రోజులలోనే సాధించటం జరిగిందని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులకు ఇవ్వాల్సిన 1600 కోట్లు బకాయిలు చెల్లించకుండా ఉంటే, మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతులకు నష్టం రాకూడదు అని వెంటనే 1600 కోట్లు విడుదల చేసి, రైతుల కళ్ళల్లో ఆనందం నింపారని సభాముఖంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆస్తులు దోచుకోవటానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ల్యాండ్ యాక్ట్ చట్టాన్ని రద్దుచేసి, రాష్ట్ర ప్రజల ఆస్తులను కాపాడిన దీశాలి మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, అని ముక్తకంఠంతో సభాముఖంగా వెల్లడించారు. రాష్ట్ర మహిళలు కోసం ఉచిత బస్సు ప్రయాణం కోసం 1500 బస్సుల కొనుగోలు కోసం ఆర్డర్ ఇచ్చారని వెల్లడించారు. అలాగే మా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఈ 100 రోజుల్లోనే ఉప్పలపాడు నుంచి ముట్టుకూరు రోడ్డు వేయడానికి 4 కోట్లు, మరియు రెంటచింతల మండలానికి సంబంధించి వాటర్ గ్రిడ్ పథకం కింద 8 కోట్లు సాధించడం జరిగిందని, మరియు మాచర్ల నియోజకవర్గ యువతి యువకుల కోసం దాదాపు 54 సాఫ్ట్వేర్ కంపెనీలను మాచర్లకి తీసుకుని వచ్చి, 900 మంది యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించి వారి జీవితాలలో వెలుగు నింపారు, మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని సభాముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ పోలూరి నరసింహ రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వజ్రం నాయక్, జనసేన పట్టణ అధ్యక్షులు లాల్ కృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్, కౌన్సిలర్ మదర్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శీను, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## మాచర్ల లోని 22వ వార్డు లో ఘనంగా జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం

### - హాజరైన పలువురు టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 20, పల్నాడు జిల్లా, మాచర్ల. అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకుంది కూటమి సర్కారు. దిగ్విజయంగా 100 రోజులు ప్రజా పరిపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచనల మేరకు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం మాచర్ల పట్టణం, 22వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల టౌన్ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల కేశవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, సూరి యలమంద, మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్, బిజెపి నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, 90వ బూత్ ఇంచార్జ్ నీలం రాజు, 57వ బూత్ ఇంచార్జ్ కొమెర శీను, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత కార్యదర్శి కొమెర శివ, కౌన్సిలర్ మదర్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, కొమెర అనంతరాములు, మంజుల అంజి, బత్తుల రమణ, బత్తుల అమర్, మాచర్ల వాసు, కొట్టి వెంకటేశ్వర్లు, దేరంగుల వెంకటేశ్వర్లు, పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, జనసేన నాయకులు కొమెర లాలాకృష్ణ , బిజెపి నాయకులు సురేష్, బత్తుల మల్లికార్జున, బత్తుల చిన్నబ్బాయి, బత్తుల దుర్గారావు, బత్తుల కుమార్, కొమెర సాంబ, మంగమ్మ, అనురాధ తదితర తెలుగుదేశం, బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా వైసీపి అధ్యక్షుని గా మళ్ళీ పిఆర్కేనే



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 20, పల్నాడు జిల్లా, మాచర్ల. పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి గా మళ్లీ మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి కే అధిష్టానం పట్టం కట్టింది. ఈ మేరకు గురువారం అధికారికంగా వైసీపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది.



## సిద్దేశ్వరం యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10,000మంది కి భారీ అన్న సంతర్పణ

జనసముద్రం న్యూస్, పెదగంట్యాడ,విశాఖపట్నం,సెప్టెంబర్20

పెదగంట్యాడ సిద్దేశ్వరం గ్రామంలో యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు పదివేల మందికి అన్నసంతర్పణ జరిగినది దీనికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా గణపతి దేముడిని పూజించుకొని అనంతరం అన్నసంతర్పణ ప్రారంభోత్సవం చేసి వంశి రెడ్డి మాట్లాడుతూ సిద్దేశ్వరం గ్రామంలో ప్రతి సంవత్సరం అన్నసంతర్పణ అయితేనేమి కుంకుమ పూజలు దీపారాధనలు మన గాజువాక నియోజకవర్గానికే భారీగా చేస్తున్నారు భక్తుల్ని ఉత్సాహపరిచి ఆలికి అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేసి పూజా కార్యక్రమాలు చక్కగా చేస్తున్నారు 10.000 మందికి అన్నసంతర్పణ అంటే ఆశ మాస కాదు ప్రతి సంవత్సరం ఊరేగింపు కూడా భారీ సంఖ్యలో ఊరేగించి అణుపు కార్యక్రమం చేస్తున్నారు గణపతి లడ్డు కూడా ప్రతి సంవత్సరం 50.000 కి పైగే పాట అవుతుంది ఇలా చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది ప్రతి సంవత్సరం సిద్దేశ్వరం యూత్ ఇలాగే చేయండి నా పూర్తి సహకారం మీకు ఉంటాయని తెలుపుకుంటున్నాను ఈ కార్యక్రమంలో సిద్దేశ్వరం యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్. గ్రామ పెద్దలు. రామాలయం కమిటీలు. మహిళలు. యువకులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## బాబు పాలన భవిష్యత్తుకు బంగారు బాట - తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు

రాజంపేట జనసేన న్యూస్ సెప్టెంబర్ ,20

రాజంపేట పట్టణం పార్లమెంట క్యాంప్ కార్యాలయం. చంద్రబాబు పరిపాలన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు బంగారు బాట అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు తన క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్ర బాబు పరిపాలన అంటే ఏమిటో ఆయన ముందుచూపు ఎలా ఉంటుందో తెలియాలంటే హైదరాబాద్ ని ఒక ఉదాహరణగా తీసుకోవచ్చన్నారు.కొండలు గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని ఒక మహానగరంగా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అలాంటి ముఖ్యమంత్రి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేసేందుకు మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నేడు వంద రోజులు పూర్తి చేసుకోవడం ఈ వంద రోజుల్లోనే అమరావతిలో వచ్చిన వరద బాధితులను ఆదుకునేందుకు నిద్రలేని రాత్రులు గడుపుతూ బాధితులకు భరోసానిచ్చిన చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కూడా బంగారు బాట వేస్తారని ఆయన అన్నారు. నేడు వెటకారంగా మాట్లాడిన వారే,రేపు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని చూసి ముక్కున వేలు వేసుకునే సమయం అతి తొందరలోనే ఉందని వంద రోజుల పరిపాలనలో అనేక కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయంటే బాబుపై ఎంత భరోసా ఉందో అర్థం చేసుకోవాలని అందుకే వంద రోజులు పూర్తయిన బాబు పాలనకు శతకోటి వందనాలు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా 74 సంవత్సరాల వయసులో ఆయన పడుతున్న కష్టానికి ప్రతి నాయకుడు కార్యకర్త అండగా నిలిస్తే ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ పటంలో నిలబెట్టగలమని ఆయన తెలియజేశారు.





## కారంపూడి మండల స్థానిక భవిత సెంటర్ పాఠశాల పని తీరును పరిశీలించిన ఆర్. సెల్వ రాజ్

### ఘనంగా నిర్వహించిన సిద్దిక్ పుట్టినరోజు వేడుక

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 20, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి మండలం కారంపూడి మండల స్థానిక భవిత సెంటర్ పాఠశాలను శుక్రవారం సమగ్ర శిక్ష పల్నాడు జిల్లా ఐఇడి వింగ్ సహాయ సమన్వయకర్త అయిన ఆర్. సెల్వరాజ్ పాఠశాల పనితీరును పరిశీలించుటకు రావడం జరిగింది. పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థి అయిన ఎస్కే ఎయమ్ సిద్దిక్ పుట్టినరోజును ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భవిత సెంటర్ కారంపూడి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు శెట్టి హనుమంతరావు , స్థానిక బిజెడ్ పిహెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ ముఖ్య అతిథిలు గా రావడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిక్ యొక్క పుట్టినరోజును ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు భవిత సెంటర్ నందు రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. భవిత సెంటర్ నందు నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ఉపాధ్యాయుల పనితీరు, ప్రతి బుధవారం సెంటర్ నందు నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంప్ ను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారులు, భవిత పాఠశాల యొక్క విద్యార్థులు, తల్లిదండ్రులు, ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాసరావు, భవిత పాఠశాల ఉపాధ్యాయులు యన్.. మాధవి, గోపవరపు మల్లిఖార్జునరావు, సిఆర్ పి లు శ్రీనివాస్, మల్లేశ్వరి పాల్గొన్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బేకరీ షాపు దగ్ధం

విజయపురిసౌత్: జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 20: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బేకరీ షాపు దగ్ధమైన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్ లో శుక్రవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే విజయపురిసౌత్ లోని సి టైపు లో నివాసం ఉంటున్న పెద్దవరపు సైదులు స్థానిక అంబేద్కర్ సెంటర్ లో స్వీట్ షాపు నిర్వహిస్తున్నాడు.శుక్రవారం ఉదయం 4 గంటలకు బేకరీ షాపు కు మంటలు వ్యాపించగా స్థానికులు షాపు యజమాని సైదులుకు సమాచారం అందించారు.అనంతరం ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేశారు.ఫైర్ ఇంజిన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే షాపు మొత్తం పూర్తిగా దగ్ధమైంది.షాపు లోని ఫ్రిడ్జ్,ఫర్నీచర్ తోపాటు సరుకు మొత్తం తగులబడటం తో సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని షాపు యజమాని సైదులు తెలిపారు.



## రైల్వే కోడూరు నియోజకవర్గంలో..

## "విద్యా, వైద్య".. కాలేజీలను నిర్మించండి.... మంత్రివర్యులు

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో, భేటీ అయినా..**

**"డైనమిక్ యూత్ లీడర్".. ముక్కాసాయి వికాస్ రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్.**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 20 జన సముద్రం న్యూస్ ఉండవల్లి లో ముఖ్యమంత్రివర్యులు నివాసం వద్ద నారా లోకేష్ తో పలు సమస్యలు చర్చించి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరియు నైపుణ్య అభివృద్ధి విశ్వవిద్యాలయం , డయాలసిస్ సెంటర్, రైల్వేకోడూరులో "ఇంజనీరింగ్ కాలేజి స్థాపన" కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ "ముక్కారూపానంద రెడ్డి" తనయుడు తెలుగుదేశం డేర్ అండ్ డైనమిక్ యూత్ లీడర్ "ముక్కా సాయి వికాస్ రెడ్డి" , రైల్వే కోడూరు శాసనసభ్యులు "అరవ శ్రీధర్" అనంతరం స్పందించిన మంత్రివర్యులు నారా లోకేష్ గారు రైల్వే కోడూరు అభివృద్ధికి, ప్రజలకు మరియు యువతకు అవసరమైన చర్యలు త్వరలో తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది.



## శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లి హుండీ లెక్కింపు

లక్కిరెడ్డిపల్లె రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మండలానికి కోతవేటు దూరంలో అనంతపురం గ్రామంలో వెలసినటువంటి శ్రీ గంగమ్మ పల్లి భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రజలు భావిస్తారు ఆలయంలో ఉన్నటువంటి ఉండిని ఈరోజు లెక్కించడం జరిగినది ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ చైర్మన్ మురికి నాటి రెడ్డయ్య ఆధ్వర్యంలో రెండు నెలల కాలమునకు హుండీ ఆదాయము 1,65085 రూపాయలు ఉన్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో ఆలయ పూజారి ఆదిమూలం రెడ్డి శేఖర్ చెల్లు శివ ఆలయ సిబ్బంది మని, రౌతు రమ్య,జగిలి సతీష్, చింతల నారాయణ, భక్తులు పాల్గొన్నారు



## తిరుమల లడ్డును అపవిత్రం చేయాలనుకోవడం అమానుషం

## గత ప్రభుత్వంలో పాలకులు నిర్వాహకం చూసి ప్రజల సిగ్గుపడుతున్నారు

లక్కిరెడ్డి పల్లె రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

శ్రీ కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుమల మహా పుణ్యక్షేత్రం శ్రీవారి లడ్డు ప్రసాదం వెలకట్టలేని భాగ్యంగా భావిస్తారు హిందువులు వెంకటేశ్వర స్వామి భక్తులు దేశ విదేశాలలో కోట్లలో ఉంటారు అటువంటి పుణ్యక్షేత్రంలో లడ్డు ప్రసాదం తయారీలో నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు, మరియు వ్యర్థాలతో తయారు చేయబడిన లడ్డూను భక్తులకు విక్రయించారంటే హిందువుల మనోభావాలను దెబ్బతీసిన కారణంగా వెంకటేశ్వర స్వామి భక్తులు లక్కిరెడ్డిపల్లె స్వామి వారి ఆలయంలో అటువంటి దుశ్చర్యకు పాల్పడి నటువంటి అధికారులను పాలకులను శిక్షించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము అని పలువురు నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవ స్థానం కమిటీ సభ్యులు ధర్మకర్త కడియాల వెంకట సూర్య ప్రసాద్ కోశాధికారి యనమల విశ్వనాథ్ బిజెపికృష్ణయ్య రామకృష్ణ గంగిశెట్టి రవీంద్రారెడ్డి వెంకట కృష్ణయ్య టీచర్ రామకృష్ణయ్య ఆర్ఎస్ఎస్. అనంతరెడ్డి పసుపులేటి వెంకటరమణయ్య ఎలమంద వెంకటరమణ టి కృష్ణయ్య నూకల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఎస్టి గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన... "ఎస్టీ కమిషనర్ నెంబర్ శంకర్ నాయక్"

**నా పేరు గీత..!! నాతో పెట్టుకుంటే మీ తలరాతలు మారుస్తా..!! అంటున్న "వార్డెన్"... విద్యార్థులు కమీషనర్ కి కంప్లైంట్ ఇవ్వడం.**

**క్లాస్ రూమ్స్, హాస్టలు తనిఖీ చేసి ఆశ్చర్య పోయిన.. "కమిషనర్"..!! పిల్లలు ఇచ్చిన కంప్లైంట్... పేపర్లో వచ్చినటువంటి వార్తలు.. స్కూల్లో జరిగే నిజ, నిజాలు.. బయటపడడం.**

**విద్యార్థులను బాల కార్మికులుగా చేసి...!! వంట పనులు, స్కూలు పనులు... "టీచర్ల సొంత పనులు చెపించుకోవడం".. ఏంటయ్యా...?? విద్యార్థుల చదువు మాట దేవుడికి ఎరుగు**







అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ సెప్టెంబర్ 20 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట పంచాయితీ, అంబేద్కర్ ఎస్టి గురుకుల పాఠశాల నందు... "ఎస్టీ కమిషనర్ నెంబర్ శంకర్ నాయక్"... తనిఖీ చేయడం జరిగినది.., ఈ స్కూల్ నందు పిల్లల వద్ద వంట పనులు( కూరగాయలు తరిగియడం) ఆయా పనులు( హాస్టల్లోనూ స్కూల్లోనూ చెత్తాచెదారం) విద్యార్థుల వద్ద చెపిస్తూ విద్యార్థులని బాల కార్మికులుగా చేయడం జరిగినది.. అంతేకాక పిల్లల వద్ద టీచర్లు తలలో పేలు చూపించుకోవడం జరుగుతుందని..!! ఒకవేళ పనిచేయని విద్యార్థులు మీద వాళ్ల తల్లిదండ్రులకు కంప్లైంట్ చేసి విద్యార్థులు యొక్క టీసీలు ఇచ్చేస్తామని బెదిరిస్తూ, నోటితో చెప్పలేని బూతులు ఆ ఎస్టీ విద్యార్థులను మాట్లాడుతూ.. వాళ్లకు చదువు చెప్పకుండా పనులు చేపించుకుంటున్నారు.. అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు, ఆ స్కూల్లో జరిగే కొన్ని వీడియోలు ఫోటోలు జెసి గారికి, ఆర్డిఓ వారికి, ఎంఈఓ వారికి, పై అధికారులకు విలేకరులము పంపించడం జరిగినది...!! వాటిని చూసి స్పందించిన ఆర్డీవో మేడం 18వ తేదీన సాయంత్రం ఏడు గంటలకు తనిఖీలు నిర్వహించారు... పిల్లలని సపరేట్గా తీసుకెళ్లి అక్కడ జరుగుతున్న విధి విధానాలను పిల్లలను అడిగి తెలుసుకోగా.. మావద్ద ఎట్టి చాకిరి చేపించుకుంటున్నారు, మా తల్లిదండ్రులు కూడా ఎప్పుడూ ఈ విధంగా పనులు పిల్లల వద్ద చేపించుకోలేదు. అంటూ ఆ స్కూల్లో జరిగేటటువంటి పనులు దీనగాధతో విద్యార్థులు వివరించడం జరిగినది. ఈ రిపోర్ట్ ని కలెక్టర్ వారికి మరియు ఎస్టీ కమిషనర్ కు తెలియజేయగా 20వ తేదీ నాడు ఎస్టి గురుకుల పాఠశాలకి ఎస్టి కమిషనర్ రావడం జరిగినది. అతను రాకతో జెడ్పిటిసి రత్నమ్మ, అనంతరాజుపేట సర్పంచ్ శంకరయ్య, ఎంపీటీసీ మరియు జనసేన పార్టీ రెడ్డయ్య, రెవిన్యూ డిపార్ట్మెంట్, ఎంఈవో, అంగన్వాడి, సచివాలయం సిబ్బంది, మరియు అన్ని డిపార్ట్మెంట్ వారు స్కూలు వద్దకు చేరుకున్నారు. కమిషనర్ ప్రతి ఒక క్లాసు పరిశీలించి.. విద్యార్థుల యొక్క చదువుని మరియు ఆ క్లాసు రూమ్ లో ఉన్నటువంటి పరిశుభ్రంగా లేదని ప్రిన్సిపాల్ వారిని మందలించడం జరిగినది.. ఎక్కడ చూసినా లైట్లు వెలగడం లేదు, ఫ్యాన్లు తిరగడం లేదు, విద్యార్థులు యొక్క చదువు అంతంత మాత్రమే ఉంది.. క్లాసుల్లోనూ హాస్టల్లోనూ గోడలకు ఉన్న బూజర గాని, పిల్లల పనుకునే హాస్టల్ రూములు పరిశుభ్రంగా లేవని చెప్పడం..! కొంతమంది విద్యార్థులు కమిషనర్ తో పర్సనల్ గా మాట్లాడుతూ, మమ్మలను కొడుతున్నారు. తిడుతున్నారు, మమ్మల్ని చదువుకోనికుండా వంట గదిలనూ, బాత్రూంలను కడిగించుకుంటున్నారు. వంట రూములో కూరగాయలు కరిగించుకోవడం మరియు కసువు తోపిస్తూ పనులు చేపించుకుంటున్నారు. అంటూ విద్యార్థులు కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. ఈ విషయం మీద కమిషనర్ వారిని విలేకరులము ప్రశ్నించగా ఆ వార్డును పైన చర్యలు తీసుకుంటాము ఈ విషయమై కలెక్టర్ వారితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాము.. ప్రిన్సిపాల్ ను పిలిచి వార్డెన్ పై ఎటువంటి చర్యలు తీసుకుంటావో నీవే చెప్పాలి అంటూ ప్రిన్సిపాల్ ను హెచ్చరించడం జరిగినది. ప్రిన్సిపాల్ వీటి అన్నీటికి కారణం వర్కర్స్ లేనియెడల ఇలా జరిగింది, అంటూ చెప్పుకొచ్చారు. అది సమాధానం కాదు కదా..!! పిల్లలు వద్ద పనిచేపించుకోవడం ఏంటి..!! అంటూ గట్టిగా మందలించడం జరిగినది. వార్డెన్ మీద మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారో మీరే చూడాలి. నేను మాత్రం కలెక్టర్ వారికి అన్ని విషయాలు చెపుతాను తగు చర్యలు కూడా తీసుకోమని చెబుతాను అంటూ చెప్పుకొచ్చారు..ఈ ఎస్టి గురుకుల పాఠశాలలోకి మగవారు లోనికి రాకూడదు, అంటూ విలేకరుల మాత్రమే లోనికి రానికుండా గేటు కి తాళాలు వేసి.. మిగిలిన మగవారు ఎవరు వచ్చినా లోపలకి ప్రవేశం ఉంటుంది. ఇది ఎంత మాత్రం సమంజసం అధికారులు చెప్పగలరు అంతేకాక గీత వార్డును అగ్రకులానికి చెందిన రెడ్డి కులస్థురాలు, కానీ కులాంతర వివాహం ఎస్టీలు చేసుకుని కూడా స్కూల్ పిల్లలను బెదిరిస్తూ నేను అగ్రకులస్తురాలని(రెఢి) నాతో పెట్టుకుంటే మీ తలరాతలు మారుస్తా బెదిరిస్తున్నట్లు వార్తలు వెల్లువెత్తుతున్నాయి కలెక్టర్ వారు ఇటువంటి వాళ్ళని అమాయకులైనటువంటి ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉన్న స్కూలులో ఇటువంటి వార్డులను ఉన్న నియడం ఎంత మాత్రం సమంజసమో అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, చెప్పుకొస్తున్నారు.

## జిల్లా కలెక్టర్ వారు రాములమ్మ

## ఎస్టీ కాలనీవాసులుకు, నీళ్లు, కరెంటు, వీధిలైట్లు, వసతులు కల్పించండి

**గిరిజన బిడ్డలను ఆదుకోవాలి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ సెప్టెంబర్ 20 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రగుంట కోట పంచాయతీ రాములమ్మ ఎస్టీ కాలనీ గ్రామంలో పరిశీలన చేయడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ మాట్లాడుతూఅన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలంలో రాములమ్మ ఎస్టి కాలనీలో దాదాపు పది రోజుల నుండి డ్రింకింగ్ వాటర్ బోర్ లో తగ్గిపోవడంతో గ్రామ ప్రజలు త్రాగుటకు నీళ్లు లేక పది రోజుల నుండి నానా ఇబ్బందులు పడుతూ ఎన్నోసార్లు సంబంధించిన అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోలేదని అన్నారుఎస్టీ కాలనీలో కరెంటు వీధిలైట్లు రెండు నెలల నుండి వెలగక చీకటిలో విషపురుగులు ఎప్పుడు కరుస్తాయో అని ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయ ప్రాంతానికి గురై గిరిజన బిడ్డలు నానా ఇబ్బందులు పడుతున్న సందర్భంలో పంచాయతీ సర్పంచ్ కి తెలియజేసిన కూడా పట్టించుకున్న పాపానా పోలేదని అన్నారు. మండల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గారికి కూడా ఎన్నో సార్లు ఫోన్ చేసినా కూడా ఈరోజు రేపు అని చెబుతూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఎస్ టి కాలనీలో కరెంటు వీధిలైట్లు వెలగలేదని ఎన్నోసార్లు గ్రామ సర్పంచికి మొరపెట్టుకున్న కూడా ఎస్టి కాలనీ వాసులను చిన్న చూపు చూస్తూ పట్టించుకోలేదని అన్నారు ఇప్పటికైనా ఓబులవారిపల్లి మండల ఎంపీడీవో గారు రాములమ్మ.ఎస్టి కాలనీలో కి వచ్చి పరిశీలన చేసి గ్రామంలో నీటి వసతులను. కరెంటు వీధిలైట్లు కల్పించాలని తెలియజేసు కుంటున్నాము లేని పక్షాన ఓబులవారిపల్లిమండల ఎంపీడీవో కార్యాలయం దగ్గర గిరిజన బిడ్డలను కలుపుకొని నీళ్లు బిందులు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాములమ్మ ఎస్టీ కాలనీవాసులు మనమ్మ. పద్మ. శివమ్మ. వెంకటమ్మ. రేణుక. సంధ్య. తదితరులు పాల్గొన్నారు







## 22వ వార్డు లో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న యాగంటి

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 20, పల్నాడు జిల్లా, మాచర్ల.



కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా మాచర్ల పట్టణంలోని 22వ వార్డులో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సభా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ... రాష్ట్ర విభజన సమయంలో జరిగిన నష్టం కంటే దుర్మార్గుడు అవినీతిపరుడు అయిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్ల జరిగిన నష్టం వల్లనే ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలై అప్పులపాలు అయింది. గత ఐదు సంవత్సరాలు పరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పదంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు కి, కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారు అని తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు మ్యానిఫెస్టోలో పెట్టారు. కూటమి పార్టీలు అందులో భాగంగా మొదటి వంద రోజుల్లోనే చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి సభాముఖంగా వెల్లడించారు యాగంటి మల్లికార్జునరావు గారు.. ఇప్పుడు మన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజులలోనే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకపోయినా ఇచ్చిన మాట కు కట్టుబడి దాదాపు 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని, వృద్ధులకు, వితంతువులకి 4,000 వేలు, వికలాంగులకు 6,000 వేల రూపాయలు వారి గడప వద్దకే వెళ్లి అందిస్తున్నాము అని వెల్లడించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 అధికారంలోకి ఎక్కిన వెంటనే పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ లను రద్దు చేశాడు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తంగా 175 అన్నా క్యాంటీన్ల ను తిరిగి ప్రారంభించి పేద ప్రజలు ఆకలి తీరుస్తున్న ప్రజా నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అని తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు మెగా డీఎస్సీ ద్వారా 16,400 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది అని, త్వరలో వారికి కూటమి ప్రభుత్వం నియమకాలు చేపడుతుందని యాగంటి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజల రాజధాని అమరావతి నిర్మించడానికి 15 వేల కోట్లు మరియు పోలవరం ప్రాజెక్టుకు 12,500 కోట్లు నిధులు ఈ 100 రోజులలోనే సాధించటం జరిగిందని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులకు ఇవ్వాల్సిన 1600 కోట్లు బకాయిలు చెల్లిచకుండా ఉంటే మన సియం నారా



చంద్రబాబు నాయుడు రైతులకు నష్టం రాకూడదు అని వెంటనే 1600 కోట్లు విడుదల చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపారని సభా ముఖంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆస్తులు దోచుకోవటానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ల్యాండ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రజల ఆస్తులను కాపాడిన దీశాలి మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లని అని ముక్తకంఠంతో సభా ముఖంగా వెల్లడించారు. రాష్ట్ర మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం 1500 బస్సుల కొనుగోలు కోసం ఆర్డర్ ఇచ్చారని వెల్లడించారు. అలాగే మా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఈ 100 రోజుల్లోనే ఉప్పలపాడు నుంచి దుర్గి (వయా ముటుకూరు, యర్రబాలెం, కంచరగుంట,కోలగుట్ల) వరకు తారు రోడ్డు వేయడానికి 4 కోట్ల రూపాయలు మరియు రెంటచింతల మండలానికి సంబంధించి వాటర్ గ్రిడ్ పథకం కింద 8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని మరియు మాచర్ల నియోజకవర్గ యువతీ, యువకుల కోసం దాదాపు 54 సాఫ్ట్వేర్ కంపెనీలను మాచర్లకి తీసుకుని వచ్చి 900 మంది యువతీ, యువకులకు ఉద్యోగాలు ఇప్పించి వారి జీవితాలలో వెలుగులు నింపారు మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అని సభాముఖంగా యాగంటి వెల్లడించారు.ఈ కార్యక్రమం లో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు , యెనుముల కేశవరెడ్డి ,మాచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ పోలూరి నరసింహారావు , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూఢావత్ వజ్రం నాయక్, జనసేన పట్టణ అధ్యక్షులు లాల్ కృష్ణ , బిజెపి పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్, కౌన్సిలర్ మదార్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శీను మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అంగనవాడి సెంటర్లో పోషకాహారం

## మాస ఉత్సవాలు గర్భిణీ స్త్రీలకు చిన్న చిన్న యోగ ఆసనాలు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం (ప్రతినిధి) ద్వార కాతిరుమల, సెప్టెంబర్ 20: ద్వారకాతిరుమల గ్రామం.అంగన్వాడి సెంటర్లో పోషకాహారం మాస ఉత్సవాలు సందర్భంగా పౌష్టికాహారంతో పాటు ఆరోగ్యంగా ఉండాలంటే యోగా కార్యక్ర మాలు గర్భిణీ బాలింతలు చిన్న చిన్న యోగా ఆసనాలు ఇంటిలో కూడా చేయటం వల్ల గర్భిణిలకు,బాలింతలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పౌష్టికాహార మా సోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలతో సూక్ష్మ వ్యాయామాలు మరియు నాడీ శుద్ధి ప్రాణయామాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం మరియు మానసిక ఉల్లాసం ఉంటుందని తద్వారా మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉండవచ్చునని, ఆరోగ్యమే మహాభాగ్యం, అని చెప్పారు. జిఎంఎస్ కే లక్ష్మీ సుజనా మాట్లాడుతూ క్రమం తప్పకుండా చేసే వ్యాయామం వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చును మరియు వయసు రీత్యా వచ్చే అనారోగ్య సమస్యలు, ఎముకల గుల్లబారటం, రక్తహీనత ,బీపీ ,షుగర్, మలబద్ధకం ,గుండెపోటు వంటి ,ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగ అనేది చెక్ పెడుతుందని మన రోజు తీసుకునే ఆరోగ్యవంతమైన ఆహారం మన యొక్క ఆలోచనలను మరియు మన యొక్క పనులను తప్పకుండా ప్రభావం చూపిస్తుందని కనుక పిల్లలు మరియు తల్లిదండ్రులు మరియు గర్భిణీలు బాలింతలు కూడా నాణ్యతలేని అనారోగ్యం కలిగించే ఆహారం తీసుకోకుండా పౌష్టికాహాన్ని తీసుకోవాలని చెప్పడం జరిగింది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే వుంది. యోగ అనేది కేవలం శరీరానికి సంబంధించినదే కాదు మానసిక సమస్యలు రాకుండా చేస్తుందనీ, మతిమరుపు, భయం, వంటి రుగ్మతలకు దూరంగా ఉంచుతుంది యోగ భ్యాసం అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ద్వార కాతిరుమల మండలం అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



## పచ్చదనం ప్రగతికి సోపానాలు

లక్కిరెడ్డిపల్లె రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మండలంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం భాగంగా స్కూల్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు, పిల్లలు అధికారులు కలసి చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటే కార్యక్రమం అలవాటు చేసుకోవాలని నాటడమే కాకుండా వాటికి రోజు నీళ్లు పోసి పెంచాలని అలా అందరూ చేసినట్లయితే కాలుష్యం నివారించుకోవచ్చు, స్వచ్ఛమైన గాలిని మనం పీల్చచ్చు, అలాగే మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అలాగే ఇప్పుడు సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యాయని వాటి నుండి మనం రక్షించుకోవాలంటే, కలుషితమైన, బండ్ల పైన నమ్ముతున్నటువంటి తిను బండారాలు తినకూడదని, రోజు స్నానం చేయాలని,ఉతికిన బట్టలు ధరించాలని పిల్లలకు సూచించారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నసిరుద్దీన్, సుదర్శన్ రెడ్డి, పిల్లలు తదితరులు పాల్గొన్నారు,

## దాతలకు గొప్ప అవకాశం

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 20.

ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లె మండలం, జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె నుండి2:5కీ, మీ దూరంలో అప్పారావు సర్కిల్, కాశీనగరం నందు వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో అన్ని ప్రాంతాల దాతలు నిత్యవసర సరుకులు అందించు రూపంలో నిత్యవసర సరుకులు రూపేనా మీ కుటుంబంలో పిల్లల పుట్టిన రోజులు పెద్దల పెళ్లిరోజులు మరి ఇతర ఏ శుభకార్యాలైన అన్నదానం జరిపించుటకు జీవనజ్యోతి ఆనంద నిలయం గొప్ప అవకాశం కల్పిస్తుంది. ఈ అవకాశములను ప్రాంతాలకు, కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా సేవ మార్గం ద్వారా సేవా భావంతో జీవనజ్యోతి ఆనంద నిలయ బృందము గొప్ప గొప్ప అవకాశం కల్పిస్తుంది ఎవరైనా దాతలు ఎటువంటి కార్యాలైనా జరిపించుటకు ఒక వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను. 9014184279, 9703105755, 9030068619, 9440883354 , 8501005384.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

జనసముద్రం న్యూస్ తేదీ సెప్టెంబర్ 20 పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలొ యువ గళం పాదయాత్ర 100 కి లో మీటర్లు పూర్తయిన సందర్భంగా బంగారుపాళ్యం నందు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని ఆరోజు హామీ ఇవ్వడం జరిగింది ఇప్పుడు అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చి డయాలసిస్ కేంద్రాన్ని బంగారుపాళ్యం మండలం లో ఏర్పాటుచేసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే కలిగిరిమురళీమోహన్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు అలాగే ఈ కార్యక్రమంలో ఎంపీ ఎమ్మెల్యే మండల తెలుగుదేశం నాయకులు హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఎమ్మార్వో ఎంపీడీవో జంబు వారి పల్లి సచివాలయ సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తరువాత నల్లం గాడు గ్రామపంచాయతీ నందు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి నారా లోకేష్ కి పెద్ద ఎత్తున విన్నపాలు తెలియపరిచారు

# సూపర్ సిక్స్ మర్చిపోవాలనే టిడిపి కొత్త డ్రామా

**- చంద్రబాబు 100 రోజుల పాలన జీరో**

**- జగన్ అన్నతో ఉన్న పవిత్రమైన రోజులన్నీ ప్రజలతోనే గడిపాను**

**- ప్రజల మనసుల్లో జగన్ గెలిచే ఉన్నారు**



జనసముద్రం న్యూస్,విశాఖ దక్షిణం,విశాఖపట్నం,సెప్టెంబర్20

ఎన్నికల ముందు ప్రజలకు మభ్యపెట్టి సూపర్ సిక్స్ 6 పథకాలు ప్రజలు మరిచిపోవాలని మాజీ ముఖ్యమంత్రి జగన్, పెద్దలు వై వి సుబ్బారెడ్డి లపై చంద్రబాబు బురద జల్లుతున్నారని దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తో పవిత్రమైన రాజకీయ ప్రయాణం నేటితో నాలుగేళ్లు గడిచిందన్నారు. ఈ సందర్భంగా ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. చంద్రబాబు వందరోజుల పాలన పూర్తిగా శూన్యమని అన్నారు. పైగా సుపరిపాలన అందించిన జగన్ పై, చైర్మన్ గా వైవి సుబ్బారెడ్డి టీటీడీకి అందించిన సేవలపై, శ్రీవారి లడ్డూ పై కూడా వ్యతిరేకించడం సిగ్గుచేటు అన్నారు. శ్రీవారి జోలికి వస్తే పతనం తప్పదని హెచ్చరించారు. తాను నమ్మే దైవత్వం కలిగిన గొప్ప మనిషి వైవి సుబ్బారెడ్డి అన్నారు. సర్వీస్ మైండ్, దైవం అంటే పూర్తి నమ్మకం ఉన్న వై వి సుబ్బారెడ్డి పై లోకేష్ చేసిన నిందలపై చాలెంజ్ కి తాము సిద్ధమన్నారు. వేలాది మందితో తాను కూడా కలిసి వైవి సుబ్బారెడ్డి తో కలిసి వస్తామని మీ నిందల్లో నిజముంటే నిరూపించాలన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనకు తూట్లు పొడుస్తున్న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు వందరోజుల పాలనలో తేటతెల్లమయింది అన్నారు. 2025 జమిలి ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్ గెలవడం ఖాయమన్నారు. రోడ్ల పై పడుకుని మరి టిడిపిని గెలిపించిన పవన్ కళ్యాణ్ ను చంద్రబాబు కుటిల రాజకీయాలకు బలికాక తప్పదని హెచ్చరించారు. ప్రజల పక్షాన ప్రజలతోనే వైసిపి నిత్యం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి గుర్తు చేశారు. ఈ సమావేశంలో వార్డు అధ్యక్షులు, దక్షణ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద రోజులుగా వైఎస్ జగన్ పై బురద జల్లడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన

**ప్రజలను మభ్య పెట్టేందుకే తిరుమల లడ్డు పేరుతో వైసిపిపై విష ప్రచారం**

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైఎస్ జగన్ పై విష ప్రచారం చేయడమే పనిగా పెట్టుకుంది**

**ప్రజలను తప్పుదో పట్టించడంలో దేశంలో చంద్రబాబుకు మించిన వారు లేరు**

**మీడియా సమావేశంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి**



రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 20

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గడిచిన వంద రోజులుగా వైసిపిపై విష ప్రచారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని,తాజాగా తిరుమల లడ్డు పేరుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విష ప్రచారం చేయడం రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురిచేస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం అయన రాయచోటి పట్టణంలోని వైసిపి అన్నమయ్య జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 100 రోజులుగా చేసింది ఏమీ లేకపోవడంతో ప్రజలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అడుగుతారన్న భయంతోనే తిరుమల లడ్డు పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్ట్ పాలిటిక్స్ చేపడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విష ప్రచారానికి తెరలేపారని ఆయన విమర్శించారు.ప్రజలను తప్పుదోవ పట్టించడంలో దేశంలో చంద్రబాబుకు మించిన వారు లేరని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి 100 రోజులుగా 100 రకాలుగా వైసీపీపై బురద చల్లడమే పనిగా పెట్టుకుందని ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు.ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రజల్లోకి వెళ్తున్న టిడిపి మంత్రులను,ఎమ్మెల్యేలను,నాయకులను ఎన్నికల హామీలపై ప్రజలు నిలదీస్తారన్న భయంతోనే హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు,చేపనూనె కలిపారంటూ విష ప్రచారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని విమర్శించారు.కృష్ణా నదికి,బుడమేరుకు వరదలు వచ్చి గండ్లు పడి విజయవాడకు వరదలు రావడంతో పాటు బోట్లు వరదనీటి కొట్టుకొని వచ్చి గేటుకు తగులుకుంటే అది కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేయించారని ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్థాయిని మర్చిపోయి దిగజారి తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారంటూ జగన్మోహన్ రెడ్డి పై గడిచిన 99 రోజులు బురద చల్లడం కంటే మరింత ఎక్కువగా బురద చల్లే ప్రయత్నంలో భాగంగానే తిరుమల లడ్డు పేరుతో విష ప్రచారానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు.గడచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో ఇలాంటి సమస్యలు ఎక్కడ కనిపించలేదని నిజంగా లడ్డు ప్రసాదంలో అపవిత్రం కలిగి ఉంటే ఆరోజు చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదో చెప్పాలన్నారు.తిరుమల లడ్డుపై ల్యాబ్ రిపోర్ట్ లు అన్నీ కూడా ఈ ఏడాది జూలై మాసంలో నమూనాలు తీసుకొని పరీక్షించిన అనంతరం రిపోర్టులు ఇచ్చిన సమయంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉందో ఒకసారి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు.తిరుమల లడ్డు ప్రసాదంపై విష ప్రచారం కేవలం చంద్రబాబు నాయుడు మాత్రమే మొదలు పెట్టారని,అంతర్జాతీయ స్థాయిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్న ఇమేజ్ ను తగ్గించాలన్న కుట్రతోనే హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా తిరుమల లడ్డుపై విష ప్రచారం మొదలు పెట్టారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వంలో వచ్చిన రిపోర్టులను పట్టుకొని గడిచిన ఐదేళ్లలో పరిపాలించిన వైసీపీ ప్రభుత్వం లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు.లడ్డు ప్రసాదానికి అవసరమైన నెయ్యిని సరఫరా చేసే కాంట్రాక్టర్లు ఉంటారని,అందులో హెరిటేజ్ వాళ్లు కూడా ఉన్నారనే విషయాన్ని చంద్రబాబు గుర్తు పెట్టుకోవాలన్నారు.ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి లడ్డు ప్రసాదానికి ఏమైనా నెయ్యి ఇచ్చాడా అని ఆయన ప్రశ్నించారు.కేవలం ఎన్నికల హామీలను ప్రజలు అడక్కుండా తప్పుదోవ పట్టించే కుట్రతోనే తిరుమల లడ్డు పేరుతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చంద్రబాబు మాట్లాడడం సరికాదన్నారు.కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిపై భక్తులకు ఉన్న నమ్మకాన్ని కోల్పోయే విధంగా,అక్కడ ఉన్న అధికార యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా కూటమి ప్రభుత్వం కుట్రలకు తెర లేపడం నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్,వైసీపీ నేతలు సుగవాసి శ్యాంకుమార్,కలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగిసిన జిల్లా స్థాయి కుస్తీ పోటీలు

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 20 ( పామిడి )

అనంతపురం జిల్లా, పామిడి పట్టణం లో శుక్రవారం 20 వ తేదీ న పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల అంబేద్కర్ భవన్ నందు స్కూల్ గేమ్స్ అండర్-19, విభాగంలో జిల్లా స్థాయి కుస్తీ పోటీలు బాల,బాలికలకు నిర్వహించడం జరిగింది .ఈ పోటీలకు వివిధ మండలాల నుంచి పాల్గొనడం జరిగింది అండర్-19 బాలికల ఫ్రీ స్టైల్ విభాగంలో1 .వై మాలిని కేఎస్ఆర్ జూనియర్ కాలేజ్. 2 మైత్రి ఏపీ మోడల్ స్కూల్ పామిడి. 3 జి .మౌనిక ఏపీ మోడల్ స్కూల్ పామిడి . 4 కే శ్రావణి ఏపీ మోడల్ స్కూల్ 5 బి .శృతి టి సి జి హెచ్ ఎస్ పామిడి. 6 హెచ్. చంద్రకళ టి సి జి హెచ్ ఎస్ పామిడి.7 ఎస్. స్పందన కె ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ అనంతపురం. బి మానస టి సి జి హెచ్ ఎస్ వీరు పాల్గొనడం జరిగింది .అండర్-19 కుస్తీ బాలుర ఫ్రీ స్టైల్ విభాగంలో 1 టి ప్రవీణ్ నారాయణ జూనియర్ కాలేజ్ అనంతపురం.2 ఎస్ .ఎం.డి దావూద్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పామిడి.3 ఎస్ .మల్లికార్జున టి సి గవర్నమెంట్ హై స్కూల్ 4 ఎం .కార్తీక్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పామిడి.5 పి .రోషన్ ఖాన్ టి సి గవర్నమెంట్ హై స్కూల్ పామిడి.6 ఎం. డి .గౌస్ ఎస్ ఎస్ బి ఎన్ జూనియర్ కాలేజ్ అనంతపురం. 7 బి. శాంతి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పామిడి.8 .బి యశ్వంత్ ఎం జె పి జూనియర్ కాలేజ్ లేపాక్షి. 9 వై.పి రంగస్వామి ఎస్ ఎస్ బి అండర్-19 గ్రీకో రోమన్ కుస్తీ బాలుర విభాగంలో1 కే మధు టి సి గవర్నమెంట్ హై స్కూల్ పామిడి. 2 సి .సంతోష్ టి సి గవర్నమెంట్ హై స్కూల్ పామిడి. 3 జి .అన్వర్ టి సి గవర్నమెంట్ హై స్కూల్ పామిడి. ఇక్కడ ఎంపిక అయిన క్రీడాకారులు వచ్చే నెల 3వ తేదీ నుంచి 5 వ తేదీ వరకు, కృష్ణాజిల్లా ,లో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో జరిగే రాష్ట్ర



స్థాయి కుస్తీ పోటీలలో పాల్గొంటారు. ఈ జిల్లా స్థాయి కుస్తీ పోటీలకు. డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ కుస్తీ కోచ్ ఎన్. రాఘవేంద్ర, అండర్ 19 స్కూల్ గేమ్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, మరియు గవర్నమెంట్ హై స్కూల్ పిడి నాగరాజు, మరియు రామకృష్ణ, మరియు ఏపీ మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ నరేష్ కుమార్, పాల్గొనడం జరిగింది.



## ఆర్థిక సాయం అండిస్తున్న వైసిపి నాయకులు...గాయపడ్డ వైసిపి కార్యకర్త కు సాయం.

జన సముద్రం న్యూస్,సెప్టెంబర్ 20 పుల్లల చెరువు. మండలంలోని అక్కపాలెం తండా లో టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడ్డ వైసిపి సానుభూతి పరులు వ డితే.వర్షాభాయి కుటుంబానికి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి.చంద్రశేఖర్ ఐదువేల రూపాయల సాయమందించారు.ఎమ్యెల్యే తరపున వైసిపి నాయకులు శుక్రవారం ఐదు వేల రూపాయల నగదు ను అందించారు.పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఉడుముల.శ్రీనివాసరెడ్డి,చాపలమడు గు సర్పంచ్ టి.సత్తిరెడ్డి,వైసీపీ నాయకులు ఏ.కోటిరెడ్డి,మల్లపాలెం సర్పంచ్ ఏ.రమణారెడ్డి,నాయకులు వై.రోసిరెడ్డి ,పోసాని. నాగరాజు,వై.శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డి,బి.నరసింహం,తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం 4, వ రోజు

మైదుకూరు టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20.

ఆంధ్రప్రదేశ్, కడప జిల్లా, మైదుకూరు నియోజకవర్గం, మైదుకూరు టౌన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ మైదుకూరు అసిస్టెంట్ కమిషనర్ మరియు డి. ఎం. చింత జనార్ధన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు గ్యారేజ్ ఆవరణంలోని టాయిలెట్లను పరిశీలించి గ్యారేజ్ ఆవరణలో గల పార్క్ నందు చెట్లను నాటి స్వేచ్ఛాయి సేవా కార్యక్రమం నాలుగవ రోజున ఉద్యోగులతో కలసి విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో గ్యారేజ్ సూపర్వైజర్ సుబ్బయ్య, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ పుల్లయ్య, ఏపీ పి టి డి డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు ఈ సుబ్రహ్మణ్యం మెటీరియల్ విభాగం ఎడిసి సతీష్, లాలానాయక్, మెకానికల్ విభాగం పెంచలయ్య, అజయ్ బాబు, నిరంజన, సుబ్బారెడ్డి, ఎన్ఎంయు గ్యారేజ్ సెక్రెటరీ సుబ్బరాయుడు, హేమర్మేన్ నాగన్న, బ్లాక్ స్మిత్ నజీర్, రహీం, మురళి, అసిస్టెంట్ మెకానికులు విభాగం మురళి, శ్రీనివాసులు, ఫ్రెండ్షిప్ విభాగం కిషోర్, మొదలగువారు స్వచ్ఛందంగా స్వేచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు ప్రజా దర్బార్ టిడిపి ఇంచార్జ్

## రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్, ఎంపీడీవో విజయరావు.



ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 20.

ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్క వారి పల్లె తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపము నందు 21.09.2024 వ తేదీ శనివారం నాడు ముక్కవారిపల్లి గ్రామం లోని టి. టి. డి,కళ్యాణ మండపం లో గౌరవ రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆధ్వర్యం లో నిర్వహించ బడుచున్న ప్రజా దర్బారు లో ప్రజలందరూ పాల్గొనవలెనని తెలిపారు. ఈ ప్రజా దర్బారు లో ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీ లు స్వీకరించబడును. ప్రజలు అందించిన ఫిర్యాదు అర్జీలకు త్వరగా పరిష్కార మార్గం లభిస్తుందని ఈ అవకాశాన్ని ఓబులవారిపల్లె మండల వ్యాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకొనవలెనని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతుందని ఓబుల్ వారి పల్లి మండల అభివృద్ధి అధికారి సగిలి. విజయరావు తెలిపారు.

## ఉడతను రక్షించి పెంచుకుంటున్న మహిళ



(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం (ప్రతి నిధి) ద్వారకాతిరుమల ,సెప్టెంబర్ 20:ద్వారకాతిరుమల గ్రామంలోని ఆశ్రమం వీధి సంత మార్కెట్ వద్ద నివసిస్తున్న మనుబోలు అరుణ కుమారి ఇంటి ఆవరణలో ఉన్న చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కిందపడిన చిన్ని ఉడత పిల్లను రక్షించి దాని ఆలనా పాలన చూసుకుంటుంది. సాధారణంగా ఇంటి వద్ద కోళ్లను కుక్కలను పిల్లిలని పెంచుకోవడం మనం చూస్తూ ఉంటాము. ఉడతని కాపాడిన అరుణ కుమారి మొదటిగా. ఉడతకు. పాలు పట్టించడం .ఆ తర్వాత. రసగుల్లా స్వీట్. బిస్కెట్ .తినిపించడంతో రుచికరమైన ఆహారం దొరకడం అరుణ కుమారి తన యోగ క్షేమాలు చూసే యజమాని దొరకడంతో ఉడత ఆనందానికి అవతల్లేకుండా పోయాయి. ఉడత రోజులు గడిచే కొద్ది.తన అల్లరి ఆటలతో ఎంతో ఆనందంతో ఆశ్రమ వీధిలో ఉన్నటువంటి చిన్నపిల్లలను. పెద్దవాళ్ళని సైతం తనని ఇష్టపడే వాళ్ళ అందరి దగ్గరికి వెళ్లి అలరిస్తుంది. అది చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.

## మురిమడుగు సిపిఎం శాఖ

## నూతన ప్రధాన కార్యదర్శిగా :- కొండ గొర్ల లింగన్న



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 20 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మురిమడుగు సిపిఎం శాఖ మహాసభను కామ్రేడ్ కొండగుర్ల లింగన్న ఇంటి వద్ద నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కామ్రేడ్ బుచ్చన్న, కామ్రేడ్ అశోక్ హాజరైనారు. ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం మండల నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటం చేస్తుందని జన్నారం మండల ప్రధాన కార్యదర్శి అశోక్ అన్నారు. జన్నారం మండలం లోని మురిమడుగు గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభను నిర్వహించారు. ముందుగా ఇటీవల ఇటీవలే మరణించిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య చూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తధానంతరం సిపిఎం మహాసభ, మురిమడుగు శాఖ ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ కొండగుర్ల లింగన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## విద్యార్థి దశలో కృషి చేసిన వారే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరు మండల విద్యాశాఖ అధికారులు.

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 20 పుల్లలచెరువు :

విద్యార్థి దశలో కష్టపడి విద్య పట్ల కృషి చేసిన ప్రతి ఒక్క విద్యార్థి తమ జీవితంలో ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయగలరని మండల విద్యాశాఖ అధికారులు బి శామ్యూల్ జాన్, ఎంజె ఇందిరా ప్రసాద్ లు అన్నారు మండల కేంద్రమైన కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం మార్చిలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షల్లో పదవ తరగతి, ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రాంభూపాల్ రెడ్డి జ్ఞాపి క లు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు ఆర్థిక కారణాల తో విద్యార్థులు మధ్యలో చదువు మానుకోకూడదని సంకల్పంతో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తున్న మార్కాపురం రాంభూపాల్ రెడ్డి ఎంతో అభినందనీయులని మండల విద్యాశాఖ అధికారులు సామ్యూల్ జాన్, ఎంజె ఇందిరా ప్రసాద్, ప్రిన్సిపాల్ వెల్లి ప్రకాష్ వానిలు కొనియాడారు కేజీబీవీ ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ విద్యారంగంలో పేద విద్యార్థులకు చేస్తున్న సేవలను ప్రధానమంత్రి గుర్తించిన రాంభూపాల్ రెడ్డి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనకెంతో గర్వకారణం అని అన్నారు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు, ప్రశంసా పత్రాలను రాంభూపాల్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి, లు విద్యార్థులకు అందజేశారు అనంతరం మండల విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి, కస్తూర్బా గాంధీ విద్యాలయం సిబ్బంది తో కలిసి రాంభూపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు

# జన్నారం చెరువుల శిఖాం బఫర్ ప్రభుత్వ భూముల ఏరియా గుర్తించి కంచే వేయాలి

## జన్నారం కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకుల ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కు వినతి



ఖానాపూర్ నియోజకవర్గం, సెప్టెంబర్ 20, (జన సముద్రం న్యూస్) జన్నారం:- జన్నారం మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన చెరువుల శిఖాం బఫర్ ఏరియా హద్దులను గుర్తించి, కొంచె వెయలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్ మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం జన్నారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జన్నారం మండలంలోని చెరువులకు సంబంధించి హద్దులు గుర్తించాలని, అదేవిధంగా ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. మండలంలోని గ్రామ చెరువులను ఎవరైనా కబ్జాకు పాల్పడినట్లయితే వారిని గుర్తించి ప్రభుత్వం పరంగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను కోరారు. కబ్జాకు గురికాని చెరువులను చెరువులను గుర్తించి వాటి చుట్టూ కంచెలు నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కోరుతామని జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జాకు పాల్పడితే వారిని గుర్తించి, ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మించుకున్న భవనాలను కూల్చివేసి ప్రభుత్వపరంగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా జన్నారం మండల తహసిల్దార్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ మిక్కిలినేని రాజశేఖర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా నాయకులు ఏనుగు సుభాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, జన్నారం మండల నాయకులు, మాజీ జడ్పిటిసి పంకజ, మాజీ ఎంపీపీ శంకరయ్య, సాయ్యద్ ఇసాక్, మాజీ సర్పంచ్, లక్ష్మీనారాయణ, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించండి

### - అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రనన్న హరికృష్ణ



(జనసముద్రం న్యూస్, హుజూరాబాద్అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో ఉన్న నిరుద్యోగుల కోసం కష్టపడి పనిచేస్తానని అన్నారు. గురువారం రాత్రి హుజూరాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్లో నిరుద్యోగులు, ఉద్యోగాలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డా. గౌడిశాల పరమేష్ మాట్లాడుతూ... శాసనసభ కంటే శాసనమండలి పెద్దసభ అని, ఒక మంచి ఉద్దేశంతో మన రాజ్యాంగం కల్పించినటువంటి విధానమే ఈ శాసనమండలిసభ అని అన్నారు. కొంతకాలం క్రితం ఈ శాసనం మండల సభను రద్దు చేయడం జరిగిందనీ, ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 2006 సంవత్సరంలో ఈ శాసలమండలని పునరుద్ధరించడం జరిగింది అని గుర్తు చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ప్రసన్న హరికృష్ణ తన ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాబోయేటువంటి ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేయడానికి ముందుకు రావడం జరిగిందన్నారు. ఎంతోమంది రాజకీయ నాయకులు ఎమ్మెల్సీ పదవులు పొంది ఏనాడు ఎలాంటి న్యాయం చేయలేదని, ఇన్నాళ్లకు మనలో ఒకరు, మనవాడు, వివేకవంతుడు, విజ్ఞానవంతుడు, మన కష్టం తెలిసినవాడు, మన కోసం న్యాయం చేయడం కోసం, అనేక మందిని తీర్చి దిద్దిన వాడు ముందుకు వచ్చాడని, మనకోసం మన పిల్లల కోసం, ఉద్యోగ భవిష్యత్తు కోసం భావితరాలు బాగుండాలని హరికృష్ణను గెలిపించాలని సూచించారు.

### విద్యా వ్యవస్థ చాల గొప్పది ... కాపాడుకునే బాధ్యత మనందరిది - హరికృష్ణ

ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ నా జెండా, ఎజెండా జీవితం-విద్య అని, గతం నుంచి విద్యనే నమ్ముకొని ఉన్నామని, ప్రస్తుతం విద్య కోసం పాటుపడుతున్నామని, భవిష్యత్తులో విద్యను బలోపేతం చేయడానికి కీలకపాత్రను పోషిస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో నాణ్యమైన విద్యను అందించాలని ఒక లక్ష్యంగా ఒక మార్గంగా నేను దాన్ని చేపట్టబోతున్నాను. అదే నా లక్ష్యం, అదే నా జీవితం. అదే నా ఎజెండా అని అన్నారు. ప్రస్తుతం మనీపవర్, మజిల్ పవర్ నడుస్తుందనీ, వాటికి బెదరని, కేవలం మేధాశక్తిని నమ్ముతానని, దేన్నీ నమ్మనని అన్నారు. మేధస్సు గొప్పది, విద్య గొప్పది. దాని ముందు ప్రపంచం ఏది నిలబడ్డ దాఖలాలు లేవని కొనియాడారు. 2019లో పది లక్షలకు పైగా పట్టభద్రులు ఉండగా కేవలం 1,97,000 మంది మాత్రమే తమ ఓటుని నమోదు చేసుకోవడం జరిగింది. ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఎలక్షన్ కమిషన్ ప్రతి ఎలక్షన్ లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని చెప్తూనే ఉంటుంది అన్నారు. ఈసారి ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. మన ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే కేవలం మనకున్న ఒకే ఒక్క ఆయుధం ఓటు హక్కు మాత్రమే అన్నారు. తక్కువ నమోదులు జరిగినప్పుడు కేవలం రాజకీయ నాయకులు మాత్రమే ఇందులో ప్రవేశిస్తారని, విధానమండలి ఏ విధంగా మారిపోతుందో అని అన్నారు. ఒక దేశం ఒక రాష్ట్రం ఒక ప్రాంతం నాశనం కావడానికి ఆ దేశం మీద క్షిపణులు, అనుబాంబులు వేయాల్సిన పనిలేదు. కేవలం ఆ దేశంలో ఉన్నటువంటి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తే చాలు అన్నారు. అంటే విద్య యొక్క గొప్పదనం అలాంటిదన్నారు. అందుకోసం ప్రతి పట్టభద్రుడు ముందుకు రావాలని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అని కోరారు. 2021 నవంబర్ 1 లోపు ఉత్తీర్ణులైన పట్టభద్రులు ఈనెల 30వ తేదీ నుండి తమ ఓటును నమోదు చేసుకోవచ్చునని సూచించారు. నమోదు దరఖాస్తు ఫారాలు స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో గాని తాసిల్దార్ కార్యాలయంలో గాని సమర్పించాలని తెలిపారు. అంతేకాకుండా ఎలక్షన్ కమిషన్ ఈ నెల 30వ తేదీన ఆన్లైన్ లో ప్రవేశపెడుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ ఆన్లైన్ లో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు ఒక ఫోటో ఆధార్ కార్డు మరియు డిగ్రీ సర్టిఫికెట్లు అవసరం ఉంటాయని తెలిపారు. గతంలో జరిగిన ఎన్నికల కొరకు నమోదు చేసుకున్న వారు యధావిధిగా మళ్ళీ నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పట్టభద్రుల ఎన్నికల్లో పాల్గొని తనను గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయా ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించకపోవడంతో నిరుద్యోగులు ఎక్కువయ్యారన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగులకు, విద్యార్థులకు అండగా ఉండి విద్యా వ్యవస్థకు ఎల్లవేళలా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో నిరుద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వరద భాధితులకు అందని ప్రభుత్వ పరిహారం

## తాటికొండ సీతయ్య బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 20 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ... మండలంలో గతంలో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్ట పోయిన రైతాంగానికి ఇంతవరకు ప్రభుత్వం ప్రకటించిన నష్ట పరిహారం అందలేదు.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు రావాల్సిన రైతుభరోసా.. సరైన రుణ మాఫీ అందక పోవడం.. వరదల్లో పంటలు మునిగిపోయి అన్ని రకాలుగా రైతులు నష్టపోయారు రైతులు అప్పులతో సతమతమౌతున్నారు.. ప్రభుత్వం వెంటనే వరదల్లో పంటలు మునిగిన రైతులు కేశ్వాపురం.. వెలుగుపల్లి.. అన్నారం.. సంగె%శీ% రావులపల్లి.. మానాపురం.. బండరామారం గ్రామాలకు చెందిన రైతులకు అధికారుల జాబితా ప్రకారం ప్రకటించిన పది వేల రూపాయలు ఇవ్వాలని.. రైతుకు ఎంత అప్పు ఉన్నప్పటికీ సంభంధం లేకుండా ప్రకటించిన రెండు లక్షలు జమచేయాలని.. రూ,15వేలు ప్రకటించిన రైతు భరోసా వానకాలం సీజన్ కు సంబందించిన రూ ,7500. వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని. 24గంటలు విద్యుత్ ఇస్తామని 12గంటలే ఇస్తున్నారని అదికూడా లో వోల్టేజి రావడం వల్ల మోటార్లు.. మరియు ట్రాన్సఫార్మర్లు కాలిపోతున్నాయని వీటి నుండి రైతులను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం.. రైతులు వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా ప్రభుత్వం కాపాడాలని.. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రూ, 2500 లను చెల్లించాలని.. గ్యాస్ సబ్సిడీ బ్యాంకు ఖాతాల్లో ఇంత వరకు జమకాలేదని వెంటనే జామచేయాలని. వీటితో పాటు నిరుపేదలకు. యువతకు. విద్యార్థులకు.. నిరుద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలాన్నింటిని ప్రభుత్వం నెరవేర్చలని కోరుతున్నాం డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





## తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.గుర్నాథ్ రెడ్డి హైదరాబాద్ లోని తన కార్యాలయంలో శుక్రవారం మొదటి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.



కొడంగల్ మండల్ సెప్టెంబర్ 20 జన సముద్రం న్యూస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ల ఆధునీకరణ,మౌలిక సదుపాయాల కల్పనకు నిర్ణ యం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోమ్ డిపార్ట్మెంట్ రవి గుప్తా,పోలీసు అధికారులు నాగిరెడ్డి, సౌమ్య మిశ్రా, రమేష్, తులసీధర్ ఆర్.సి కుమార్ తదితరులున్నారు. ఈసందర్భంగా కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి పలువురు రాష్ట్ర స్థాయి పోలీసు అధికారులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచం అందించారు.

## ఓటరు నమోదు కార్యక్రమం



జన సముద్రం న్యూస్ జైపూర్: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడం జరుగుతుందని జైపూర్ ఎంఆర్ఓ వనజ రెడ్డి తెలిపారు శుక్రవారం రోజున క్షేత్రస్థాయిలో బిఎల్వోలు చేస్తున్న సర్వే ను పరిశీలించి నూతన ఓటర్ నమోదు మృతుల ఓట్ల తొలగింపు నమోదులో ఎటువంటి తప్పులు జరగకుండా క్షేత్రస్థాయిలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతి బిఎల్ఓ సూపర్వైజర్స్ స్వామి తిరుపతి రవి చందర్ శారద పాల్గొన్నారు



## ఘనంగా సాయి చందు జన్మదిన వేడుకలు

వెల్దండ,సెప్టెంబర్, 21(జనసముద్రం న్యూస్)వెల్దండ మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ శ్రీ శ్రీ వేద సాయి చందు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు సీనియర్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ మాజీ సర్పంచ్ బాలస్వామి మాజీ సర్పంచ్ ప్రభాకర్. మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజ్ యువ నాయకులు జంగిలి ఆనంద్ పోలే అశోక్ హనుమంతు నాయక్ అమర్ సింగ్ నాయక్ కొండల్ యాదవ్ పోలే చంద్రశేఖర్ ఈదులపల్లి శ్రీనివాసులు జగ్గు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## తాడిచెట్టు పైనుండి కింద పడ్డ గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



(జనసముద్రం న్యూస్ హుజూరాబాద్)

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన తాడూరి కుమారస్వామి (50) అనే గీత కార్మికుడు తాడిచెట్టు పైనుండి కిందపడి గాయాలయ్యాయి. కుమారస్వామిని హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఛాతి భాగంలో, కడుపులో, భుజానికి తీవ్రంగా గాయాలు కావడం చేత వైద్య పరీక్షలు చేసి ప్రథమ చికిత్స నిర్వహించినారు. ఆక్సిజన్ అందకపోవడంతో పరిస్థితి విషమంగా ఉన్నందున మెరుగైన చికిత్స కోసం డాక్టర్ల సూచన మేరకు వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## సింగాపురంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం




(జనసముద్రం న్యూస్ హుజూరాబాద్)

హుజూరాబాద్ మండలం సింగాపూర్ వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రమదానం ద్వారా కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శనిగరపు రజిత మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గొబ్బెట తిరుపతి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ పోతిరెడ్డి హరీష్, గట్టు కోమల, తాళ్లపల్లి అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సయ్యద్ అజ్మతుల్లా వర్ధంతికి హాస్పిటల్లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ




జనసముద్రం జిల్లా ప్రతినిధి:

దివంగత నేత.సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. సయ్యద్ హస్మతుల్లా షా. గారి 17వ వర్ధంతిని పురస్కరించుకొని. ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో. రోగులకు. బ్రెడ్ పండ్లు అందివ్వడం జరిగినది.. పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో. సీనియర్ కాంగ్రెస్ నాయకులు.. డి రాములన్న. దత్తు యాదవ్. నాయిని వెంకటేష్. కైరం కొండ వెంకటేష్. పోతన ప్రమోద్ కుమార్. బీస్కుంట్ల సత్యనారాయణ. బర్రె జాంగిర్. మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు. కాలియా స్వాతి.. లక్ష్మీబాయి.. సేవాదళ్ జిల్లా చైర్మన్. పిట్టల బాలరాజ్. గ్యాస్ చిన్న డాకూరి ప్రకాష్. కాలియా నాగరాజ. మైనార్టీ నాయకులు. అమిద్ భాయ్. అవేజ్. ఎండి యూనిస్. ఎస్సీ సెల్. స్టేట్ కోఆర్డినేటర్. నాగారం శంకర్. ఎలిగే సురేందర్. కౌన్సిలర్స్. వీరేపాక నరసింహ. పచ్చాల జగన్మోహన్ హేమలత.. తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ ను పరిశీలించిన విద్యుత్ అధికారులు



జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం మండల కేంద్రం గుండా పోవుచున్న జాతీయ రహదారి 63 పై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ అధికారుల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా తయారైంది కాగా వాహనాలు రాత్రి సమయాలలో వేగంగా వెళ్లడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున స్థానిక కాంగ్రెస్ నాయకులు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోగా వెంటనే రోడ్డు నిర్మాణ సంస్థ ఎలక్ట్రిసిటీ అధికారులను క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి సెంట్రల్ లైటింగ్ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోడేటి రవి జరుపుల రాజ్ కుమార్ నాయక్ ఉష్క మల్ల శ్రీనివాస్ గుండు తిరుపతి పాల్గొన్నారు

## పితృదేవతలకు మహాలయ విధులు ఆచరించిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు.



జనసముద్రం సెప్టెంబర్ 19 స్టాఫ్ రిపోర్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

పితృ దేవతల వారి సంతానం ప్రత్యేకించి తీర్థ విధులు నిర్వహించే మహాలయ పితృ పక్షాలు సెప్టెంబర్ 18 తేదీ నుండి అక్టోబర్ 2 మహాలయ పెద్దల అమావాస్య(మహాలయ అమావాస్య) వరకు పితృదేవతలకు శ్రద్ధ కర్మలు నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా భద్రాచలం దివ్య క్షేత్రంలో రంగనాయకుల గుట్టపై గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ శర్మ ఆర్విఎస్ఎస్ మూర్తులు తల్లిదండ్రులకు, మాతామహులకు, పితామహులకు, స్వర్గస్తులైన ఇతరసర్వే కారుణ్య పితృదేవతలకు, గురుదేవతలకు బహుళ విదియ గురువారం నాడు మహాలయ పిత్రుకార్యములు నిర్వహించారు. పైనతెలిపిన తేదీలలో మహాలయ పితృపక్షాలైన 15 రోజులు ప్రజలందరూ స్వర్గస్తులైన తమ పితృదేవతలకు మహాలయ విధులు నిర్వహించి వారి ఆశీస్సులు పొందాలని పురోహితులు కళ్యాణ్ రామ్ శర్మ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాకరాల .శ్రీనివాస్ శర్మ భాస్కరుని. ప్రసాద్ శర్మ బుక్కపట్నం .రామాచార్యులు కాదంబరి. కృష్ణ శర్మ సి.హెచ్ .వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని వినతిపత్రం అందజేసిన మైనార్టీ నాయకులు..



దామరచర్ల మండలం.సెప్టెంబర్ 20.
(జనసముద్రం న్యూస్):

పార్టీ కోసం కష్టపడిన మైనార్టీ నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ అన్నారు,ఇట్టి విషయమై మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు,అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన మైనారిటీలకు పదవులు ఇవ్వాలని గత పది సంవత్సరాలుగా పార్టీ అధికారంలో లేకపోయినా కానీ ఎన్నో ఒడిదుడుకులకు ఓర్చుకొని కూడా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు ఉన్నారని వారందరికీ తగు న్యాయం న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు తాళ్లపల్లి విజయ్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ ఎండి సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఐ వేముల లక్ష్మణ్ కి సన్మానం




జనసముద్రం న్యూస్ హుజురాబాద్

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ వాస్తవ్యులు పద్మశాలి ముద్దుబిడ్డ (కీర్తి శేషులు వేముల రాజేశం)-అరుణ మూడవ సంతానం వేముల లక్ష్మణ్ ఎస్సైగా ఉద్యోగం సాధించిన సందర్భంగా హుజురాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ జిల్లా కోకన్వీనర్ చిలుక మారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం కన్వీనర్ అడిచెర్ల శ్రీనివాస్, పోరండ్ల రమేష్ , బండారి సదానందం, రాంపూర్ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు ముషం గణేష్, మాజీ సర్పంచ్ చేరాల మనోహర్, చేరాల హరికృష్ణ, రంగాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొక్కుల సమ్మయ్య, కూరపాటి రామచంద్రం, శాలపల్లి పద్మశాలి సంఘం నాయకులు జడల అశోక్, హుజురాబాద్ పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, మంద బిక్షపతి, చేనేత ఐక్యవేదిక నాయకులు కుడికాల సాయి, మరియు రాంపూర్ పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆక్రమణకు గురైన దేవాలయాల భూములు కాపాడాలని. దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన. సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ.



మునగాల ప్రతినిధి
(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 20

హైదరాబాదులోని. దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో.మునగాలమండలపరిధిలోఅన్యాక్రాంతమైన దేవాలయాల భూములను స్వాధీన పరుచుకొని. బహిరంగ వేలం ప్రక్రియ ద్వారా కౌలు ఏర్పాటు చేసి.ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని. పురాతన దేవాలయాలకు పూర్వం వైభవం తెచ్చేందుకు. దేవదాయ శాఖ అధికారులు. కృషి చేయాలని. మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో అదనపు కమిషనర్ ఎం ఎండి కృష్ణవేణిని. కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్లు సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా అదనపు కమిషనర్. కృష్ణవేణి. త్వరలో ఆక్రమణకు గురైన దేవాలయ భూములను గుర్తించి. బహిరంగ వేలం ప్రక్రియ ద్వారా ఆదాయాన్ని సమకూర్చి ఆయా దేవాలయాల అభివృద్ధికికృషిచేస్తామనితెలిపారని. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో. గంగూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు యధాస్తుతంగా ఉండాలని ఆర్యవైశ్య వాసవి క్లబ్ మౌన దీక్ష అదరపు కలెక్టర్ కు వినతి పత్రం




జనసముద్రం జిల్లా ప్రతినిధి:

ఆర్యవైశ్య వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో ఈరోజు ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు, ఆర్య వైశ్య పురుషోత్తముడు, అమరజివి పొట్టి శ్రీరాములు గారి, ప్రాణ త్యాగం తో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రం, వారి పేరు మీదా 1985 డిసెంబర్ 2వ తేదిన ప్రత్యేక శాసభ సభ చట్టం 27 ద్వార,హైదరాబాద్ లో స్థాపించ బడిన తెలుగు విశ్వ విద్యాలయం పేరును, ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వం సురవరం ప్రతాప రెడ్డి, తెలుగు విశ్వ విద్యాలయంగా మార్చే కుట్ర చేసే ప్రయత్నం చేస్తున్నది, దీనికీ నిరసనగా ఆర్య వైశ్య సోదరులు అందరు తెలుగు విశ్వ విద్యాలయమునకు పొట్టి శ్రీరాములు గారి పేరును యధావిధిగా కొనసాగించాలని, కోరుతూ, ఆర్య వైశ్య సోదరులందరు, స్థానిక గంజ్ మార్కెట్ లో గల పొట్టి శ్రీరాములు విగ్రహమునకు నివాళిలు అర్పించి, నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలుపుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయము నకు నినాదాలతో ర్యాలీ గా బయలు దేరి, జిల్లా అదనపు కలెక్టర్ K.గంగాధర్ గారికీ మెమోరాండం సమర్పించడమైనది, ఇట్టి కార్యక్రమం లో భువనగిరి పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు.శ్రీ పసుపునూరి నాగభూషణం , భువనగిరి వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుల రమేష్, యాదాద్రి భువనగిరి వాసవి క్లబ్ తరుపున జోన్ చైర్మన్ చీకటిమల్ల రాములు , బిజెపి జిల్లా నాయకులు చందా మహేందర్ గుప్తా ,17వ వార్డు కౌన్సిలర్ చెన్న మహేష్ వాసవి క్లబ్ భువనగిరి, మాజి అధ్యక్షులు పసుపునూరి మనోహర్ చింత రవి , నూనె వెంకటేశ్వర్లు,మంచికంటిరవి ,ఆర్య వైశ్య ప్రముఖులు మంచికంటి వెంకటేశం ,పోలా శ్రీనివాస్ , జిల్లా వెంకటరమణ , పొద్దటూరి నాగేందర్ , కుకూటపు చంద్ర శేఖర్ , సుగ్గుల చంద్ర శేఖర్ , చెన్న లక్ష్మణ్ కుంచం భాస్కర్ , పద్మాల ప్రభాకర్ గజ్జల సంతోష్ , తదితరులు పాల్గొన్నారులి

## విద్యా, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

**- జిల్లాలో విద్యా, వైద్యం, పరిశుభ్రత, పరిరక్షణ ప్రత్యేక చర్యలు**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్ మండలం, పర్వతగిరి హై స్కూల్, చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి కేంద్రం, చిన్నగూడూరు -ఉగ్గంపల్లి మధ్యలో ఉన్న ఆకేర్ వాగు, మరిపేడ మండల కేంద్రంలోని కస్తూరిబావసతిగృహం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని, వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్, స్టడీ రూమ్, శుభ్రత పాటించాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలనిసంబంధితప్రిన్సిపల్స్,వార్డెన్లనుఆదేశించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, తదితర వైరల్ప్రబలకుండాముందస్తుజాగ్రత్తలువహించాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోసాధారణప్రసవాలుప్రోత్సహించాలని,ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.

పౌష్టిక ఆహారం లోపం కలిగిన సామ్ పిల్లలకి బాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

గ్రామాలు, మున్సిపల్ పరిధిలలో శానిటేషన్, ఫాకింగ్, తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలని,సీజనల్వ్యాధులు రాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

సానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, చిన్న గూడూరు, తహసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, మరిపెడ తహసిల్దార్ సైదులు, మరిపెడ మున్సిపల్ కమిషనర్ జి. వెంకటస్వామి, కెజీవిబి ప్రిన్సిపల్ మాధవి, హరి సింగ్ రాథోడ్, మెడికల్ ఆఫీసర్ రవి నాయక్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## మేకల లచ్చయ్య అంతిమయాత్రలో పాల్గొన్న ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్



జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్20:

మేకల రవీందర్ స్వేరోస్ సీనియర్ నాయకుడు తండ్రి మేకలలచ్చయ్య శుక్రవారం పరమదించారు..

ఈ అంతిమయాత్రలో టి పి సి సి కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ , ఎం ఐ ఎఫ్ అధ్యక్షులు వేల్పుల రత్నం, జగ్జీవన్ రామ్ జయంతి కమిటీ చైర్మన్ రొంటాల సుమన్, వెలుపుల ప్రభాకర్, సీనియర్ అంబేద్కర్ రిస్ట్,రొంటాల కుమార్, అరుకూటి విష్ణు, తదితరులు అంతిమ యాత్రలో పాల్గొనడం జరిగింది.

9494184136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# అంగన్వాడీల ద్వారా చిన్నారులకు మనోవికాసం:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్

ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం సభ, పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో భాగంగా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ హాజరయ్యారు.




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీలో చక్కటి భోధన ఉంటుందని, అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు.

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ**

ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని ఆదేశించారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న శుక్రవారం సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

అనంతరం గర్భిణీలకు సీమంతం చేసిన కలెక్టర్





గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, సిడిపిఓ సుగుణ, తహసిల్దార్ కనుకయ్య, ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 20 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి టౌన్ (గుండమ్మ కట్ట) సబ్ స్టేషన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి. తేది:21/09/2024(శనివారం) రోజున పై సబ్ స్టేషన్ లో నెల వారి మరమ్మతుల కారణంగా చందపల్లి, నిట్టూర్,నిమ్మనపల్లి ,పెద్దపల్లి లోని చింతలవాడ, తెనుగువాడ, మజీద్ ఏరియా, అమర్ నగర్, మిషన్ కాంపౌండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, హనుమాన్ నగర్, బస్ స్టాండ్ ఏరియా, తిలక్ నగర్, సాగర్ రోడ్, జెండా చౌరస్తా లలో ఉదయం 09:00 గం:ల నుండి 10:00 గంట వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయంకలుగును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని సత్యనారయణ/ ఏ డి ఇ ఆపరేషన్/పెద్దపల్లి వారు తెలిపారు.

## జన్మదిన వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ రావు



జనసముద్రం చిన్నంబావి /సెప్టెంబర్ 20

చిన్నంబావి మండలం అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ కాటమోని హిమబిందు–కిరణ్ కుమార్ గౌడ్ దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు నిక్షిత్ గౌడ్ మొదటి జన్మదిన వేడుకకు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్ హాజరై నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని పుట్టినరోజు జరుపుకుంటున్న నిక్షిత్ గౌడ్ ను దీవించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్ చిన్నంబావి మండల అధ్యక్షులు బి చంద్రశేఖర్ యాదవ్ సీనియర్ నాయకులు చిదంబర్ రెడ్డి సింగిల్ వైస్ చైర్మన్ వెంకటస్వామి, రజనీకాంత్,ఈశ్వర్ రెడ్డి, జ్యోతి గౌడ్,విష్ణు వర్ధన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు..కార్యకర్తలు.. పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

## విశ్వకర్మ తొలి వార్షికోత్సవంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



(ఖానాపూర్ నియోజకవర్గం)

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

శుక్రవారం ఉట్నూర్ మండలంలోని పిఎంఆర్సి భవనంలో నిర్వహించిన ప్రధానమంత్రి విశ్వకర్మ తొలి వార్షికోత్సవ వేడుకలలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ పథకం చేతి, కుల వృత్తులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఐటిఐలను అప్ గ్రేడ్ చేస్తుందని, పదవ తరగతి చదివిన అనంతరం ఐటిఐ కళాశాలలో వివిధ రకాల కోర్సుల్లో చేరడం వల్ల , స్వయం ఉపాధితో పాటు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పిఓ, అదనపు కలెక్టర్ అధికారులతో కలసి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద శిక్షణ పొందిన చేతి వృత్తుల కళాకారులు తయారుచేసిన పనిముట్లు, గిరి వికాసం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా అధికార యంత్రాంగం, తదితరులు ఉన్నారు.

## మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం మీ ఆరోగ్యం తో పాటు మీరు నడిపే వాహనాల ఆరోగ్యం కూడా చూసుకోవాలి

**పోలీస్ వాహనాలను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మహబూబాబాద్ సబ్‌డివిజన్ కు చెందిన పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణను అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ వాహనాలను నితరంతరంగా ప్రజాసేవలకు వినియోగించాల్సి ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని, మంచి కండిషన్ లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లను ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనం లో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహనంలా మంచి కండిషన్‌లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ, ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ, డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు. డ్రైవర్స్ సైతం వారి ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. నేత్ర పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వాహనాల ఆరోగ్యం, డ్రైవర్స్ ఆరోగ్యం ముఖ్యం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐ(ఎంటీఓ) సోములు, ఆర్.ఐ అనిల్ డ్రైవర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వల "సిద్ధి వినాయక భక్తమండలి"విఘ్నేశ్వర పూజా కార్యక్రమంలో పాల్గొన్న సమ్మయ్య గౌడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో సిద్ధి వినాయక భక్త మండలి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్వల గ్రామంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదిదేవుడు గణేశుడికి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ కల్వల గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సంపన్నులు కావాలని ఏకదంతుడిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఓరుగంటి వెంకన్న,కొంతం శ్రీనివాస్,బొగ్గుల చంద్రం,మాచర్ల రమేష్, కూన మురళి, కుదురుపాక నాగేశ్వర్, కుదురుపాక ఏకాంతం, ఓరుగంటి కృష్ణమూర్తి, చిరగాని యాదగిరి, పాల సంజీవ, కుదురుపాక కళ్యాణ్, బెతు విజయ్,కొదురుపాక వెంకన్న, నీలం జిలాని, కొంతం రవి,పొడేటి దినేష్,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా మండల అధ్యక్షురాలు కొంతం స్వరూప, స్రవంతి, జయమ్మ, చంద్రమ్మ, కుదురుపాక జ్యోతి,తదితరులు పాల్గొన్నారు...

## దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేపించండి – ప్రణవ్ ను కోరిన దళిత బంధు కాంగ్రెస్ పార్టీ సాధన సమితి సభ్యులు.

**ప్రభుత్వ పెద్దలకు సమస్యను వివరిస్తా ప్రణవ్...**



జనసముద్రం న్యూస్:

(సెప్టెంబర్ 20) హుజురాబాద్.

దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేపించేందుకు కృషి చేయాలని దళితబంధు కాంగ్రెస్ పార్టీ సాధన సమితి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంన్చార్జ్ వొడితల ప్రణవ్ కు వినతి పత్రాన్ని అందజేశారు.గత ప్రభుత్వ హయాంలో దళిత బంధు పేరుతో మాకు ఆశ చూపెట్టి అకౌంట్లో డబ్బులు వేసినట్టే వేసి వాటిని ఉపయోగించకుండా చేశారని, రెండు సంవత్సరాలు ఎమ్మెల్సీగా కౌశిక్ రెడ్డి ఉండి తమకు దళిత బంధు రెండో విడత ఇప్పించలేదని,రెండోవిడత రాక తాము ఇబ్బంది పడుతున్నామని కావున మాకు రెండోవిడత దళితబంధు వచ్చేలాగా సంబంధిత మంత్రులతో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా కృషి చేయాలని ప్రణవ్ ను కోరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తున్నానని,రెండో విడత దళితబంధు వచ్చేలాగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్,అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, సుంకరి రమేష్,పుల్లూరు సదానందం,రాజ్ కుమార్, భద్రయ్య,రామస్వామి,సతీష్, అంకూస్,శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి మండలం అనంతరం గ్రామంలో బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్దకు యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభం చేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణపతి నవరాత్రులు ముగించుకొని గంగమ్మ గుడిలోకి శోభాయాత్రగా బయలుదేరుతున్న సందర్భంగా ఈ ప్రాంతంలో వర్షాలు బాగా పడి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలందరూ ఆ గణపతి ఆశీస్సులతో మంచిగా ఉండాలని అన్నారు ఆయన వెంట భువనగిరి నోముల పరమేశ్వర్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ చింతల వెంకటరెడ్డి ,కూతాడి సురేష్ ,వల్లపు విజయ్ ,బజరంగ్



యూత్ అసోసియేషన్ సభ్యులు దండ బోయిన బాలరాజ్ ,శ్రీనివాస్ శర్మ, మురళి, సుధా, అఖిల్, గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు ,చిన్నారులు,పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వం మారిన పేద విద్యార్థుల చదువులపై సమస్యలు మారవా

**- కనీస మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్న విద్యార్థుల చదువులు..**

**- ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ డిమాండ్.**

దామరచర్ల మండలం.సెప్టెంబర్ 20

.(జనసముద్రం న్యూస్):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంముందుధర్నాకార్యక్రమం నిర్వహించారు, అనంతరం మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్,దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ మండలంలోని విద్యాసంస్థల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఉందన్నారు, ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలకు సొంత భవనం లేక విద్యార్థులు అరకొర వసతులతో విద్యను కొనసాగిస్తున్నారన్నారు,మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల కళాశాల పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వాటర్ సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థినిలకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి అన్నారు,మండల



కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సరిపడా బాత్రూమ్స్ లేక విద్యార్థినిలు,విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు,మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు,ఇటీవల కాలంలో దేశంలో రాష్ట్రంలో అమ్మాయిలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని యదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వెళ్లే మార్గంలో మహిళల విద్యాసంస్థలు ఉండడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న వైన్ షాపులను వేరే ప్రదేశానికి మార్చాలని వాళ్లు కోరారు,ఇట్టి సమస్యలను జిల్లా కలెక్టర్ పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో దత్తు,అజయ్,సాగర్,రాహుల్,విష్ణు వినోద్,విజయ్ కుమార్,గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్.. సీఎంను విమర్శించే స్థాయినా నీది? – హుజూరాబాద్ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ యువనేత ప్రశాంత్ పటేల్ ఫైర్



జనసముద్రం న్యూస్ వీణవంక,ఎప్టెంబర్ 20

రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి లేదని కాంగ్రెస్ యువనేత మద్దుల ప్రశాంత్ పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన వీణవంక మండలకేంద్రంలో మీడియాతో మాట్లాడారు. తన శక్తితో నేతలందరినీ సమన్వయం చేసుకుని, జాతీయ స్థాయి లీడర్ల అండతో కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పవర్‌లోకి తీసుకొచ్చారని వెల్లడించారు. టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో బీఆర్ఎస్‌పై పోరాటం చేసి, కేసులకు భయపడకుండా, వెనక్కుతగ్గకుండా రేవంత్ కష్టపడి పనిచేశారని స్పష్టం చేశారు. కౌశిక్‌రెడ్డి తన భార్య, కూతురు కుటుంబ సభ్యులను ముందరపెట్టి.. గెలిస్తే జయయాత్ర లేదంటే శవయాత్రకు రండి అంటూ జనాన్ని భయపెట్టి హుజూరాబాద్ ఎమ్మెల్యేగా గెలిచారని విమర్శించారు. కౌశిక్‌రెడ్డివి బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ అని ఆరోపించారు. ఎమ్మెల్యే పాడికి మతి భ్రమించిందని, అందుకే టీపీసీసీ చీఫ్ పదవి కోసం సీఎం రేవంత్ తన కాళ్లు మొక్కారని ఇటీవల మాట్లాడారని వెల్లడించారు. రేవంత్ తన స్వశక్తితో రాజకీయాల్లో ఎదిగారని, విలక్షణమైన నాయకత్వ లక్షణాలతో రాష్ట్రాన్ని దేశంలోనే కాదు ప్రపంచంలో నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని వివరించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సీఎంపైన తప్పుడు ప్రచారం బంద్ చేయాలని సూచించారు.

## అంగన్వాడీల ద్వారా చిన్నారులకు మనోవికాసం... జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 20) హుజురాబాద్.

ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం సభ,పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో భాగంగా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీలో చక్కటి భోధన ఉంటుందని,అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గర్భిణీ ఆరోగ్యపరిస్థితిగురించిస్థానికఆరోగ్య కార్యకర్త,అంగన్వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు.

అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు



అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో శుక్రవారం శుభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ఆశ,ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని ఆదేశించారు.మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న శుక్రవారం సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

అనంతరం గర్భిణీలకు సీమంతం చేసిన కలెక్టర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి,జిల్లా వైద్యాధికారి సుజాత,సిడిపిఓ సుగుణ, తహసిల్దార్ కనుకయ్య,ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

## గృహ విద్యుత్ కనెక్షన్ కొరకు మే నెలలో విద్యుత్ శాఖకు మీ సేవ ద్వారా సొమ్ములు చెల్లించినా నేటి వరకు కనెక్షన్ ఇవ్వని భద్రాచలంవిద్యుత్ శాఖ.

జనసముద్రం సెప్టెంబర్ 20 బ్యూరో చీఫ్ : గృహంలో 2 వ విద్యుత్ కనెక్షన్ కొరకు మే నెల 6వ తేదీన భద్రాచలం రంగనాయకుల ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆర్. లక్ష్మి అను గృహిణి ఈ సంవత్సరం మే నెల 06 వ తేదీన మీ సేవ ద్వారా 4536-00 రూపాయలు చెల్లిస్తూ తమ గృహంలో 2 వ విద్యుత్ కనెక్షన్ కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.
రుసుము చెల్లిస్తూ దరఖాస్తు చేసుకొని ఐదు 5 నెలలు దాటినది కానీ ఇంతవరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరగలేదు.
ఈ విషయమై విద్యుత్ శాఖ లైన్మెన్ ను నాలుగైదు సార్లు సంప్రదించగా ఇదిగో అదిగో అంటూ రెండు నెలలు కాలం గడపడం జరిగింది. అటు పిమ్మట ఒక ఇంటికి 2 విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం కుదరదని ఒకసారి, ఇంటి మధ్యలో గోడ కట్టుకొని రెండు పోర్షన్లు చేసుకుంటే కనెక్షన్ ఇస్తామని మరొకసారి చెప్పడం జరిగింది. అనంతరం విద్యుత్ శాఖలో ఎ.యి ని సంప్రదించగా లైన్మెన్ చెప్పిన విధంగానే 2 కనెక్షన్లు ఇవ్వడం కుదరదని చెప్పినారు. ఈ విధంగా కాలయాపన చేస్తూ సెప్టెంబర్ నెల జరుగుతున్న విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు.
దరఖాస్తు చేసుకొని 5 నెలలు దాటుతున్నా ఇంతవరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదని భద్రాచలం ఎమ్మెల్యే గారికి చెప్పగా, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రావు వెంటనే స్పందించి విద్యుత్ ఏ.ఈకిఫోన్ చేసి విద్యుత్కనెక్షన్ త్వరగా ఇవ్వమని విద్యుత్ ఏ.ఈ రాజారావుకు చెప్పారు. దరఖాస్తు దారున్ని ఏఈకి కలవమని చెప్పారు.
దరఖాస్తు దారు ఏఈని కలువగా రెండు మూడు రోజులు తిప్పుకొని మీరు విద్యుత్ కనెక్షన్ కొరకు అడిగే ఆ ఇల్లు మీ సొంతమేనా మీరు ఎవరి దగ్గర ఖరీదు చేశారు ఆ పేపర్స్ తెమ్మని ఏఈ చెప్పగా దరఖాస్తు గారు తాను కొన్న వ్యక్తి రాసి ఇచ్చిన అగ్రిమెంట్ కాపీని కూడా ఏఈకి సమర్పించడం జరిగింది. అయినా సంతృప్తి పడని ఏఈ మీకు అమ్మిన వారికి ఆ ఇల్లు ఎలా వచ్చింది ఆ డాక్యుమెంట్ తీసుకొస్తే గాని కనెక్షన్ ఇవ్వటం కుదరదని చెప్పడంతో, ఈ విషయం మీరు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వండనికలెక్టర్గారిదృష్టికితీసుకువెళ్తామనిదరఖాస్తుదారు ఏఈ ని అడగడంతో, ఏఈ ఉద్దేశం ఏమిటో గాని మీరు ఎవరితో చెప్పించినా విద్యుత్ కనెక్షన్ ఇవ్వమని ఏఈ తెగేసి చెప్పడం జరిగింది.
ఇంటి పన్ను రసీదు, ఇంటి కొనుగోలు అగ్రిమెంట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ మొదలగు వాటితో 4536 రూపాయలురుసుము చెల్లిస్తూ దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంతవరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్ కు సన్మానం

### ప్రకాష్ కు టియుడబ్ల్యూజే (ఐజెయు)జర్నలిస్టుల శుభాకాంక్షలు







చిగురుమామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మారుతి ప్రకాష్ ను టియుడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జర్నలిస్ట్ హౌసింగ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకం ఆయన సందర్భంగా చిగురుమామిడిమండలటియుడబ్ల్యూజె (ఐజేయు)కన్వీనర్ పత్తెం రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ప్రకాశ్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. 25సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ అనేక పదవులను పొంది,జర్నలిస్టుల సమస్యలకోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో అర్హులైన పాత్రికేయుల నివేషణ స్థలాల కోసం కృషి చేయాలని కోరారు.సన్మాన కార్యక్రమంలోజిల్లానాయకులుజేరిపోతుల వెంకటస్వామి, మండల పాత్రికేయులు బొల్లుమల్ల రాజమౌళి,జేరిపోతుల సదానందం,శేషంనరసింహచార్యులు,ముడికే కనకయ్య, ఎనగందుల అశోక్, బండారి అజయ్,భోజనపల్లి సాయి చరణ్,నాంపల్లి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థికి లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మంజిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 20 : మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ కీ చెందిన విద్యార్థి డి.మధు వర్మ 19వ తేదీగురువారంహైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ జూనియర్ అతేలేటిక్స్ చాంపియన్షిప్లో లాంగ్ జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. సిల్వర్ మెడల్ సాధించిన మధు వర్మను ఖమ్మం జిల్లా ఆర్సీఓ భూక్యా రాణి, కళాశాల ప్రిన్సిపాల్ సుష్మా అభినందలు తెలియజేశారు. ఇందుకు కృషిచేసిన కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పేరబత్తిన వెంకట్రావుకి అధ్యాపక బృందం అభినందనలు తెలియచేశారు.

## అడ్డధారిలో నామినేట్ పోస్ట్ తెచ్చుకున్న ఏనుగు రవీందర్ రెడ్డి

## నీకు మా ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి కాదు:- ముద్దం తిరుపతి గౌడ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్): బిఆర్ఎస్ నాయకులు మాజీ గ్రంధాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడిన మాటలు ఖండిస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మాట్లాడుతు.. ఏనుగు రవీందర్ రెడ్డి నీకు దమ్ముంటే ప్రజల ఓటుతో గెలిచి మాట్లాడు, అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఎన్ని అరాచకాలు చేసావో ప్రజలకు తెలుసు నీకు తెలియదా.. మీ పార్టీ ఎమ్మెల్యేల లాగ లంచాలు తీసుకొని పరిపాలన చేసేవారు కాదు మా మేడిపల్లి సత్యం అన్న నీతి నిజాయితీతో తనను గెలిపించిన ప్రజల కోసం నిరంతరం కష్టపడి అభివృద్దే ధ్యేయంగా అవినీతి రహిత పాలన చేసేవారు.. మీ కౌసిక్ రెడ్డి రాజకీయం మొదలు పెట్టకముందు మా సత్యం అన్న ఉస్మానియాలో ఉద్యమ నాయకుడుగా, పిఎచ్డి చేసిన మా ఎమ్మెల్యే సత్యం స్థాయితో మీ కౌశిక్ రెడ్డి స్థాయిని పోల్చుకోవడమా.. మీ కౌసిక్ రెడ్డి ఎలా గెలిచాడో ఒక్కసారి గుర్తు తెచ్చుకో.. ముందు మీ కౌసిక్ రెడ్డి రాజకీయ ఓనమాలు నేర్పించు.. భూతులు తిట్టడం, రెచ్చకొట్టడం ఇలాంటి ఫ్యాక్షన్ రాజకీయాలను తెలంగాణలో చేయాలనీ చుస్తే బట్టలు విప్పి బజార్లో నిలబెడతం గుర్తుంచుకో.. మీరు ఇంకా అధికారంలో ఉన్నారనే భ్రమలో ఉన్నారు జాగ్రత్త..



ఏనుగు రవీందర్ రెడ్డి ఇంకొకసారి మా ఎమ్మెల్యే గురించి నోరు జారితే బడితే పూజ తప్పదు.. రాజకీయ మచ్చలేని నాయకుడు మా మేడిపల్లి సత్యం అన్న ప్రజల ఓటుతో గెలిచిన వార్డు మెంబెర్ ను కూడా విమర్శించే స్థాయి కాదు గుర్తుంచుకో మరొక్క సారి మేడిపల్లి సత్యం అన్న మీద కాంగ్రెస్ నేతలపై అనుచిత వాఖ్యాలు చేస్తే తగిన గుణపాఠం చెపుతాం ఏనుగు రవీందర్ రెడ్డి.

## వైద్య వృత్తికే వన్నె తెస్తున్న డా.పవన్ కుమార్'

- సహనానికి చిరునామాగా నిలుస్తూ... రోగి జీవితానికి భరోసా కల్పిస్తూ
- పలకరింపుతోనే సగం వ్యాధి నయం చేస్తారని పేరు
- ఏజన్సీ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్





జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 20 (భద్రాచలం) : రెండు తెలుగు రాష్ట్రాల్లో సినీ హీరో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు ఎంత క్రేజ్ ఉందో... ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలంలో 'డా. పవన్ కుమార్'కు అంత పేరు ఉందంటే అతిశయోక్తి కాదు. భద్రాచలం, పినపాక నియోజకవర్గాలతో పాటు పాల్వంచ, కొత్తగూడెం జిల్లా స్థాయి నుండి కూడా భద్రాచలంలోని 'డా. పవన్ కుమార్' వద్ద వైద్య సేవలు పొందేందుకు పరితపిస్తారు. భద్రాచలం పట్టణంలోని తమ బంధువులకు ప్రతి రోజూ ఆసుపత్రి పేరు తెలియకున్నా డాక్టర్ పేరు బ్రాండ్గా మారిన 'డా. పవన్ కుమార్' ఆసుపత్రిలో పేరు రాయించాలని భద్రాచలం నియోజకవర్గంలోని పేరూరు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం మండలాలతో పాటు పినపాక నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ఫోన్లు చేస్తారనేది అక్షర సత్యం. సహనానికి చిరునామాగా నిలిచే డా. పవన్ కుమార్ తన పలకరింపులతోనే సగం వ్యాధిని నయం చేస్తారని ఆయన వద్ద వైద్యం పొందిన పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇంతకాలం తన సోదరి ఆసుపత్రి 'జయభారతి ఆసుపత్రి' ద్వారా సేవలందించిన డా. పవన్ కుమార్ ఇటీవల భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ (సమీపంలో)లో నూతన ఆసుపత్రి 'సరోజిని మెటర్నిటీ అండ్ జనరల్ హాస్పిటల్'ను ప్రారంభించారు. డా. పవన్ కుమార్తో పాటు డా. సరోజిని(గైనిక్ విభాగం) దంపతులు భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని చెప్పవచ్చు. ఆసుపత్రి అంటేనే ఆందోళన చెందే నేటి రోజుల్లో డా. పవన్ కుమార్ ఆసుపత్రి అంటే మనదే... తక్కువ ఖర్చులోనే వైద్యం పొందవచ్చు, వ్యాధి నుంచి బయట పడవచ్చన్న ఆలోచన ఏజన్సీలోని ఎంతో మంది ప్రజల మనస్సుల్లో నాటుకుపోయిందనేది నమ్మలేని నిజం. ఆ దేవుడే మనకోసం ఈ ప్రాంతానికి దిగి వచ్చాడా అనే విధంగా ఈ ప్రాంత ప్రజలకు సేవలందిస్తూ వారి మన్ననలు పొందుతున్నారు డా. పవన్ కుమార్. రాత్రనక, పగలనక ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పాటు పడుతూ... తన పేరుకు తగ్గట్టుగా వైద్య సేవలను భద్రాచలం పట్టణం దాటి, ఏజన్సీలోని మండలాలు, గ్రామాలకు విస్తరిస్తున్న డా. పవన్ కుమార్ పాటు డా.సరోజినిలు ఈ ప్రాంత ప్రజలకు మున్ముందు మరిన్ని సేవలందించాలని ఈ ప్రాంత ప్రజలు, వారి వద్ద వైద్యం పొందిన పలువురు ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## గల్ఫ్ కార్మికుల కోసం జీవో విడుదలపై హర్షం వ్యక్తం విజయోత్సవ ర్యాలీతో పాటు పాలాభిషేకం

జన్నారం రిపోర్టర్
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గల్ఫ్ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది అందులో భాగంగా గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా 2023 డిసెంబరు 7 తర్వాత మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు వర్తింపుచేస్తూ ,గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం కోసం అడ్వయిజరీ కమిటీ ఏర్పాటు అంతేకాకుండా ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగాప్రవాసీ ప్రజావాణి ఏర్పాటు,గురుకులాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు మొదటి ప్రాధాన్యతనే ఉత్తర్వుల జారీ చేసింది.గల్ఫ్ కార్మికులు వారి కుటుంబాలలో ఒకే సారి పండగా వాతావరణం నెలకొంది ఇది పార్టీల ప్రభుత్వము కాదు ప్రజా ప్రభుత్వము అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికీ ధన్యవాదాలు తెలుపుతూ గల్ఫ్ కార్మికులు జన్నారం మండలం లో విజయోత్సవ ర్యాలీ ధర్మారం రోడ్డు నుండి బస్టాండ్ వరకు తీశారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల మృతుల ఎక్స్ గ్రేసియ అనేది 2023 డిసెంబర్ 7 నుండి కాకుండా తెలంగాన ఆవిర్భావం అయినా అప్పటినుండీ అమలు చేసేలా చొరవ చూపాలని వారు పేర్కొన్నారు గత ప్రభుత్వాలు చేయని విధంగా ప్రజా ప్రభుత్వం చేస్తున్న తీరు అర్హనీయమని వారన్నారు. ఇకపై మాకు తోడున్న ఈ ప్రభుత్వానికి మేము తోడే ఉంటామని పూర్తి హక్కులను కల్పిస్తూ గల్ఫ్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు . త్వరలోనే గల్ఫ్ కార్మికుల సభ్యత్వ ప్రక్రియ మొదలుపెట్టి ప్రభుత్వానికి చేరవేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సేపురి గోపాల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అమరగొండ తిరుపతి, కన్వీనర్ సంద సుదర్శన్, ప్రధానకార్యదర్శి పెరుగు మల్లికార్జున్, ప్రధాన సలహాదారులు మగ్గిడి తిరుపతి, కార్యదర్శులు MD హస్సన్, జన్నారం మండల ప్రధాన కార్యదర్శి దుమ్మల ఎల్లయ్య, మండల కోశాధికారి బాదంపెల్లి గంగాధర్, జన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం,ముజ్జు షాకీర్ గల్ఫ్ సభ్యులు,కుంటాల లచ్చన్న, పరకాల మహేష్ ,పి శ్రీనివాస్ మర్రిపల్లి అంజన్న, జునుగురి వెంకటేష్ రాజు ,సత్యనారాయణ,, రమేష్, లింగాల వెంకటేష్ సాట్ల సత్యం, చంద్రమౌళి గౌడ్, సుధాకర్, శ్రీనివాస్ ,రవీందర్, మూరుకుంట శేఖర్, బండారి తిరుపతి అమృత, టేకుమట్ల పంకజ సుగుణ ,దుర్గం రవీందర్, ఖాదర్ కిస్టపూర్ మహేష్,పంచర్పుల మల్లేష్ రాజన్న మల్లేష్ శ్రీధర్ మరియు వివిధ గ్రామాలగల్ఫ్కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించిన

### శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్

మానుకోట జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20
మానుకోట జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలో గల తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా గత నెల ఆగస్టు 31వ తేదీన శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్ ప్రారంభం అయ్యింది. శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్ ప్రారంభమై నేటికీ 20 రోజులు గడుస్తున్న తరుణంలో, కంటి హాస్పిటల్ వారు ఉచిత కంటి పరీక్ష, కంటి ఆపరేషన్ లే దెయంగా ముందుకు నడుస్తున్న తరుణంలో, మహబూబాబాద్ జిల్లా కేంద్రం, మరిపెడ బంగ్లా, బయ్యారం మండలం, గార్ల మండల కేంద్రాలలో మెగా వైద్య శిబిరాలు నిర్వహించి, శుక్రవారం రోజు ఎల్లంపేట గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్ వారు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ తరుణంలో ఎల్లంపేట ఉచిత వైద్య శిబిరానికి వెళ్తూ మార్గం మధ్యలో ఉగ్గంపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ లయన్డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్. చిన్నగూడూరు మండలం ఎల్లంపేట గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ వారు కంటి పరీక్షలు నిర్వహించిన్నారు, అదేవిధంగా బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో శ్రీసత్య లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, డాక్టర్ రవి నాయక్, డాక్టర్ గుగులోత్ సతీష్, శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ మేనేజర్ ధారావత్ బాలునాయక్, బాలవికాస ప్రతినిధులు జుజ్జూరి ఉపేంద్ర, గంధసిరి ఉపేంద్ర, భర్తపురం ఉపేంద్ర, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ భూక్యా మోహన్ నాయక్, బానోత్ లక్ష్మణ్, ఏఈఓ రాజేంద్రప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు, భార్గవ్ చంద్ర, సురేష్ పంచాయతీ సెక్రెటరీ, షేక్ హుస్సేన్ బీ హెల్త్ అసిస్టెంట్, మోహినమ్మ హెల్త్ అసిస్టెంట్, ఎల్ రమాదేవి, లాకావత్ నీల, జ్యోతి, నవనీత, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.






H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ఎమ్మెల్యే ఫలితమే ఈ కరెంటు మీటర్లు ఇల్లు కట్టుకొని ఉన్న ప్రతి ఒక్కరికి మీటర్ ఇవ్వాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 20

మహబూబాబాద్ పట్టణ పరిధిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇంటి నెంబర్ లేని వాళ్ళకు నూతన కరెంటు మీటర్లు ఎమ్మెల్యే డా,, భుక్య మురళి నాయక్ కృషి ఫలితమే.. అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది..

ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూముల్లో, ఇల్లు కట్టుకొని కరెంటు మీటర్ లేక, పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రజల యొక్క బాధలు చూసి చలించిపోయిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా,, భూక్యా మురళి నాయక్ ట్రాన్స్కో సిఎండి వరుణ్ కుమార్ తో ఎమ్మెల్యే మాట్లాడి హౌజ్ హోల్డర్ సర్టిఫికెట్ లేకుండానే ప్రభుత్వ భూములు ఇల్లు కట్టుకున్న వారికి కరెంట్ మీటర్ ఇవ్వాలని అధికారులతో మాట్లాడి మొన్న కలెక్టర్ ఆఫీస్ లో జరిగినటువంటి రివ్యూ మీటింగ్ లో కూడా గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క తో మాట్లాడడం జరిగింది

ఈ మహబూబాబాద్ లో ఉన్నటువంటి పేద ప్రజలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించింది. అని వెంటనే వారికి కట్టుకున్నటువంటి ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ లేకున్నా కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా కరెంటు మీటర్ ఇవ్వాలని ఎమ్మెల్యే మురళినాయక్ చెప్పడంతో ఇధి సాధ్యం అయింది. అదే కాకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ప్రతి ఒక్క హామీలు నెరవేరుస్తదని, త్వరలోనే మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ఇల్లు కట్టుకొని ఉన్న వాళ్ళకి కూడా ఇంటి నెంబర్ కూడా ఇస్తుంది అని ఎమ్మెల్యే ఫలితమే ఈ కరెంటు మీటర్లు ఇల్లు కట్టుకొని ఉన్న ప్రతి ఒక్క యజమాని ముందుగా 938/- రూపాయలు డిడి కట్టుకోవాలి,

స్థానిక ఎమ్మెల్సీ, తక్కెళ్ళపల్లి రవీందర్రావు, బిఆర్ఎస్ నాయకులు ఏదో మేమే చేశామని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు

అసలు అలా మాట్లాడడానికి వాళ్లకు ఏమాత్రం అర్హత లేదు అని, పది సంవత్సరాలు పరిపాలించి మహబూబాబాద్ పట్టణ ప్రాంతంలో పేద, ప్రజలను విస్మరించిన చరిత్ర మీది అని, హెచ్చరించారు..ఈ యొక్క ప్రెస్ మీట్ లో పాల్గొన్నవారు. టి పి సి సి ఓ బి సి స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు,

డీసీసీ అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్, టౌన్ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్, ఏ బ్లాక్ అధ్యక్షరాలు విజయలక్ష్మి, సత్య మనోరమ్మ, సరోజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొనగిరి గుప్త, నల్లా నరసింహారావు, ఆవుల సతీష్, ఆకుల సంతోష్, రవీందర్, భీమా నాయక్ బాలాజీ నాయక్, తోట యాకన్న,






# కవ్వాల్ పులుల రక్షిత ప్రాంతంలో అక్రమంగా నివాసం ఉంటున్న పదిమంది అరెస్ట్



(ఖానాపూర్ నియోజకవర్గం)
(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 20 :

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల్ ఇందన్ పెల్లి అటవి రేంజ్ పరిధిలో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పదిమంది ని అరెస్టు చేసి శుక్రవారం రోజున కోర్టులో హాజరుపరిచారు కవ్వాల అభయారణ్యంలోని అడవుల్లో అక్రమంగా నివాసముంటున్న పదిమందిపై అటవీ అధికారులు (శుక్రవారం) సాయంత్రం అరెస్టు చేశారు. కవ్వాల పులుల అభయారాణ్యంలోని జన్నారం డివిజన్ ఇందనపల్లి రేంజ్ కంపార్ట్ మెంట్ నెం.249 అడవిలో కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన 10 మంది అక్రమంగా చొరబడి నెల రోజులుగా అక్కడే ఉంటున్నారు. దీంతో వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఇందనపల్లి రేంజ్ అధికారి ఎండీ హఫీజుద్దీన్ తెలిపారు.

కవ్వాల అటవీ ప్రాంతంలో గత నెల రోజులుగా పులి సంచరిస్తోందని, వన్యప్రాణులకు ఎలాంటి హాని జరగకుండా చర్యలు తీసుకుంటున్న క్రమంలో అడవిలో అక్రమంగా ఉంటున్న కుమ్రం లక్ష్మణ్, సిడాం మోతిరాం, మేస్రం గంగారాం, నైతం మాన్కు, తోడసం విష్ణు, సిడం బాలు, ఆత్రం లాల్ సావ్, పెందోర్ సురేబాన్, పెందోర్ జలపతిరావు, కనక చంద్రబాన్ లను అరెస్ట్ చేసి లక్షెట్టిపేట కోర్టులో హాజరు పర్చినట్లు ఆయన చెప్పారు. నిందితులను సెక్షన్, బిట్ ఆఫీసర్లు కృష్ణారావు, అమృతరావ్ తదితరులు పట్టుకున్నారన్నారు.

# జిల్లా మహిళా సాదికారిత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఉన్నత విద్యా విధానం,స్కాలర్ షిప్ లపై అవగాహన

జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 20
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండల్ గర్రేపల్లి టి జి డబ్ల్యు ఆర్. జె సి బాలికల కళాశాల నందు పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం కో ఆర్డినేటర్ దయా అరుణ జెండర్ స్పెషలిస్ట్, చెంద్రు.స్వప్న, పైనాన్స్ లిటరసీ,సేరు. సంధ్యా రాణి మాట్లాడుతూ ఆడపిల్లల సంఖ్య రోజు రోజు కు తగ్గిపోతుందని, ఆడపిల్లల రేటును పెంచడం, శిశు మరణాల రేటును తగ్గించడమే బేటీ బచావో బేటీ పడవో ముఖ్య ఉద్దేశమని తెలిపారు.మహిళలు బద్రత కొరకై 1098, టోల్ ఫ్రీ నంబర్ ఉంటుందని దానిని ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవలని కోరారు, ఆడపిల్లలు చాలా జాగ్రతగా ఉండలని, వారికి గుడ్ , బ్యాడ్ టచ్ ల గురించి వివారించారు. పోక్ సో చట్టం , బాల్య వివాహ నిషేధ చట్టం, లింగ వివక్షత,మరియు ఇతర హెల్ప్ లైన్ నంబర్ల గురించి తెలిపారు, ఉన్నత విద్యా అవకాశాలు, స్కాలర్ షిప్ ల గురించి వివారించారు అనంతరం గర్రే పల్లి వీ ఓ మిటింగ్ కీ హాజర్ కావడం జరిగింది అక్కడి మహిళలకి , మహిళా చట్టాల గురించి మరియు సఖి వన్ స్టాఫ్ సెంటర్ 181 షి టిం, భరోస వంటి బద్రత కేంద్రాలు ఉన్నాయని, తెలిపారు వివిధ రకాలహెల్ప్లైన్నంబర్లు14416,1930,14567,గురించి వివరించారు ఆపద వేలల్లో ఈ నంబర్లను వినియోగించు కోవలని తెలిపారు. కేంద్ర రాష్ట్రా ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. రుతుక్రమ పరిశుభ్రత , మెన్స్ట్రాల్ కప్ వినియోగం, ఉపయోగం తెలిపారు దీని






వాడకం వలన మహిళలో వచ్చే గర్భాశయ క్యాన్సర్లు తగ్గించ వచ్చని తెలిపారు మరియు పిల్లలకు క్లాత్ ప్యాడ్ వాడాలనీ తెలిపారు.

అనంతరం గర్రెపల్లి సబ్ సెంటరు కి హాజరై మహిళలకి, మహిళా చట్టాలు మరియు పి సి పి ఎన్ డి టి చట్టం గురించి వివారించారు.

చెల్మెడ బీ .ఎస్. సి నర్సింగ్ పిల్లలకి మెన్స్టల్ కప్ వాడకం గురించి వివారించారు.

ఈ కార్యక్రమంలో టీ జి దబ్ల్యూ ఆర్ జే సి ప్రిన్సిపాల్: సి. హెచ్ గిరిజా, వైస్ ప్రిన్సిపాల్: మంజుల, మెడికల్ ఆఫీసర్:మారుతీ,దనలక్ష్మి, పి డి: ఆర్ జాహ్నవి, పి ఈ టి: అంజలి,చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్: ఉమాదేవి, సి సి: అశోక్, వి ఓ ఎ: విజయ, ఏ ఎన్ ఎం. జమున, కల్పన, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్స్, పిల్లలు మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ మత్స్యకారులు కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు గోడ ప్రతుల ఆవిష్కరణ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, హైదరాబాదులోని, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఈనెల 25న నిర్వహించే, రాష్ట్ర సదస్సు గోడ ప్రతులను, చొప్పదండి మండల కేంద్రంలోని, ముదిరాజ్ సంఘం భవనం ఆవరణలో, తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు పిట్టల వెంకటేష్, నూనె శేఖర్ లు శుక్రవారం మండల సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 26, 27 తేదీలలో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు నరసింహ అధ్యక్షతన నిర్వహించే, రాష్ట్ర సదస్సుకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి, ముక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముషీరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్, రాష్ట్ర చైర్మన్లు సాయి కుమార్, జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పద్మ, రంగారెడ్డి శంకర్, సిద్దేశ్వర్ హాజరుకానున్నట్లుగా తెలిపారు.

ఈ రాష్ట్ర సదస్సును విజయవంతం, చేసేందుకు మండలంలోని మత్స్యకారులు, సంఘ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో సంగం నాయకులు పాల్గొన్నారు.

fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram